
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 12, డిసెంబర్ 2024 16 పేజీలు



## గ్రూప్ 2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి డిసెంబర్ 11 ప్రభాతవార్త

టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఈ శిక్షణ కార్యక్రమంలో

16లో...



2 లో..

# నెలాఖరునాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వే.. పూర్తి చేయాలి

**కలెక్టర్లకు మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం**

**గ్రూప్2 పరీక్షల నిర్వహణ పై సమీక్ష**

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్నక్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని,

# సర్వీస్ క్రమబద్ధీకరణకు.. సమ్మె




## ఈనెల 6 నుండి సమ్మెలో సర్వ శిక్షా సిబ్బంది

**స్తంభించిన కార్యాలయ పనులు**

**ఆరోగ్య, జీవిత బీమా ఇవ్వాలని డిమాండ్**

**ప్రభుత్వం స్పందించాలంటున్న ఉద్యోగులు**

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)


రెండు దశాబ్దాలుగా విద్యా శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. చాలీచాలని వేతనాలతో విధులను నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి, అధికారులకు పలుసార్లు విన్నవించారు.

2 లో..



## అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మారుమోగిన యాదగిరి

16వ పేజీలో...




2 లో..

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 11:

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సంబంధిత అధికారులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం అనుమల మండలంలోని మదారి గూడెం, కొత్తపల్లి , హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు, 12వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల కోసం కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా ప్రకారం పంచాయతీ కార్యదర్శులు వారి ఇంటికి వెళ్లి వారి దగ్గర ఉన్న ఆధారాలను, ఇంటి పరిస్థితిని పరిశీలించి ఫోటోలను తీసుకొని యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారంతా మీ గ్రామంలో ఉన్న అధికారులకు సహకరించి ఇంటికి సంబంధించిన



2 లో..

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం

**బ్యాంకు పేరు మారిందే తప్ప.. సేవల్లో ఎలాంటి మార్పులూ ఉండవు**

**విలీనం ప్రక్రియలో భాగంగా ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈ నెల 28వ తేదీ నుంచి 31 వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు**

**ఖాతాదారులు సహకరించి అత్యవసర లావాదేవీలను ఈనెల 27వ తేదీ లోపు పూర్తి చేసుకోగలరు**

**ఏపీజీవీబీ మేనేజర్ బిజ్జం వెంకటేశ్వరరెడ్డి**

దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 11: భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్

2 లో..

# సర్వీస్ క్రమబద్ధీకరణకు సమ్మె

**(మొదటి పేజీ తరువాయి..)**

వేతనాలు పెంచకపోగా సర్వీసు క్రమబద్ధీకరించకపోవడంతో భవిష్యత్తును ఆలోచించుకొని ఆందోళన చెందుతున్నారు. ఎంతోమంది ఉద్యోగులకు వయసు మీద పడింది. విద్యా శాఖకు సంబంధించి సమగ్ర శిక్షా సిబ్బంది ఈ ఉద్యోగాలను నమ్ముకొని పనిచేస్తున్నారు. సర్వీసు క్రమబద్ధీకరణ జరిగి ఇబ్బందులు తొలగుతాయని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం సర్వీసు క్రమబద్ధీకరణ విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహించటం కారణంగా ఆందోళన బాట పట్టారు. ఈనెల 6, 7, 9 తేదీలలో మండల విద్యా వనరుల కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షా సిబ్బంది 3,300 మంది వరకు ఉన్నారు. వీరంతా సమ్మె బాట పట్టారు. దీంతో ఆయా కార్యాలయాల్లో పనులు స్తంభించిపోయాయి. ఈనెల పది నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లోని సమగ్ర శిక్షా సిబ్బంది ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమానికి హాజరవుతున్నారు. దీంతో మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనులు నిలిచిపోయాయి. విద్యాశాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చి ఆందోళనకు దిగారు. అధికారులు సమ్మెకు సంబంధించి విషయాలను రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారులకు తెలియపరిచారు. సమస్యలు పరిష్కరిస్తే తప్ప విధులకు హాజరుకామని తేల్చి చెప్పారు. దీంతో ఉన్నత విద్యాశాఖ అధికారులు ఆలోచనలో పడ్డారు. విద్యాశాఖలో జిల్లా స్థాయిలో ఏపీవోలు, డిపిఒలు, సాంకేతిక నిపుణులు, సిస్టం అనలిస్టులు, పనిచేస్తున్నారు. మండల స్థాయిలో ఎం ఐ ఎస్ లు, కంప్యూటర్ సహాయకులు, ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవలను అందించే భవిత కేంద్రాల్లో ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లు, పాఠశాల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్, పీఈటీలు, సహాయకులు, కేజీబీవీ లో పనిచేసే ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ఏఎన్ఎంలు, పి ఈ టి లు, అకౌంటెంట్లు, కంప్యూటర్ సహాయకులు, వంట పనివారు, వాచ్మెన్లు, స్వీపర్లు, స్కావెంజర్లు పనిచేస్తున్నారు. వీరంతా సమ్మె బాట పట్టారు. గతంలో 20 రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పాలకుల నుండి స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో తిరిగి నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు సిబ్బంది పేర్కొన్నారు. సర్వీసును క్రమబద్ధీకరించాలని, పే స్కేలు సదుపాయము కల్పించాలని, ప్రతి ఉద్యోగికి 20 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద 25 లక్షల రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వెయిటేజ్ ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యోగాలను బట్టి ప్రస్తుతము వేతనాలను చెల్లిస్తున్నారు. కొందరు ఔట్సోర్సింగ్, మరికొందరు కాంట్రాక్టు, పార్ట్ టైం ప్రాతిపదికన ఉద్యోగాలు చేస్తున్నారు. నెలకు పదివేల రూపాయలు వేతనం చెల్లిస్తే ఏ మూలకు సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతకంటే తక్కువ వేతనంతో పనిచేసే వారు కూడా ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీవనము భారంగా పరిణమించింది. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు మరోవైపు కూరగాయలు తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం చెల్లించే తక్కువ వేతనాలకు కుటుంబాలను పోషించుకోవటం ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల తరబడి సర్వీసు ఇచ్చిన నేపథ్యంలో సర్వీసును క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా సర్వీస్ క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పిస్తే తమ ఇబ్బందులన్నీ తొలుతాయంటున్నారు. సర్వీస్కు ముందు పే స్కేలు సదుపాయం అన్న కల్పించాలంటున్నారు. ఉన్న ఉద్యోగాన్ని వదులుకొని వెళ్లలేక చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక సమగ్ర శిక్ష సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ఎంతోమందికి వయసు మీద పడిన నేపథ్యంలో వేరే పనులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిబ్బంది కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం

**(మొదటి పేజీ తరువాయి..)**

బ్యాంకును తెలంగాణ గ్రామీణ బ్యాంకుతో విలీనం చేసి తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ బ్యాంకు పేరు తప్పించి సేవల్లో ఎలాంటి మార్పులు ఉండవని ఏపీజీవీబీ మేనేజర్ బిజ్జం వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో విస్తృత సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఈ ప్రాంతంలో సేవలను కొనసాగించింది. ప్రస్తుతం తెలంగాణ గ్రామీణ బ్యాంకు కూడా తెలంగాణలో బ్యాంకు సేవలను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో చాలామందికి గ్రామీణ బ్యాంకులలో ఖాతాలు ఉన్నాయని డ్వాక్రా సంఘాలు, రైతుల పంట రుణాలకు పెద్ద పీట వేస్తూ గ్రామీణ బ్యాంకులు సకాలంలో ఆర్థిక సాయం అందిస్తున్నాయి. దేవరకొండ పట్టణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాదారులు తమ డబ్బు భద్రత గురించి ఎలాంటి ఆందోళన చెందవద్దని హామీ ఇస్తూ బ్యాంకు పేరు తప్పించి సేవల్లో ఎలాంటి మార్పులు ఉండవు అని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఆర్ఆర్ బి పరిధిలో పనిచేస్తున్నాయి. వీటిని 28 కి తగ్గించాలనే నిర్ణయంపై చర్చలు జరుగుతున్నందున ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు కూడా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నట్లు మేనేజర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను సమన్వయం చేసేందుకు వాటి సంఖ్యను తగ్గించేందుకు ప్రతిపాదన చేసిందని, ప్రతిపాదన ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఒకే పేరుతో గ్రామీణ బ్యాంకు ఉండేలా బ్యాంకుల విలీనాన్ని కేంద్రం ప్రణాళికలో పెట్టిందని చెప్పారు. కానీ ఖాతాదారులు ఈ విలీన ప్రక్రియ కారణంగా ఏ మార్పులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసిన అవసరం లేదని మేనేజర్ స్పష్టం చేశారు. ఈ విలీన ప్రక్రియలో భాగంగా ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈనెల 28వ తేదీ నుంచి 31 వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని ఖాతాదారులు సహకరించి అత్యవసర లావాదేవీలను ఈ నెల 27వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని కోరారు. తిరిగి జనవరి 1, 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు తో విలీనం చేయబడి తమ కార్యకలాపాలను కొనసాగించి భవిష్యత్తులో ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా మేనేజర్ తెలిపారు.

# నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందే దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, నల్గొండ యస్ పి శరత్ చంద్ర ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పత్రాలను అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా బిపిఎల్ పరిధిలో ఉన్న కుటుంబమై ఉంటూ, ఇల్లు లేకుండా ఉండాలి, ఇంటికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు ఉన్న వారిని ఎంపిక చేయనున్నట్లు సమాచారం. వారి వెంట పిడి రాజకుమార్, తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, మున్సిపాలిటీ మేనేజర్ రషీద్, సిబ్బంది మట్టపల్లి, వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

# జిల్లా ఉత్తమ గణిత ఉపాధ్యాయునిగా కొండా వెంకటేశ్వర్లు

**- ఘనంగా సన్మానించిన హెచ్ఎంలు, మేథమేటిక్స్ ఉపాధ్యాయులు**

హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త)



హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కొండా వెంకటేశ్వర్లును తెలంగాణ మేథ్స్ ఫోరం సూర్యాపేట జిల్లా శాఖ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. బుధవారం ఆయనను కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పలువురు గణిత ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు, ఇతర ఉపాధ్యాయులు ఆయనకు అవార్డును అందజేసి ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సలీం షరీఫ్, ఉపేందర్, గురవయ్య, గెజిటెడ్ హెచ్ఎంలు పిచ్చి య్య, ఉపేందర్, ఉపాధ్యాయులు కొరె వెంకటేశ్వర్లు, నర్సింహారావు, జగదీశ్వర్రెడ్డి, నరేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలి

**- ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్కు వినతిపత్రం అందించిన నేతలు**

హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త)



దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ పేరుతో చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేసే చర్యలు నిలిపివేయాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ షమీమ్ అక్తర్కు హుజూర్నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు దగ్గుపాటి బాబూరావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ లు బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్ట్ 1న సుప్రీంకోర్టు వర్గీకరణ పేరుతో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 341 నిబంధనకు వ్యతిరేకంగా ఉందనే విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గమనించాలన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ లకు 15 శాతం కల్పించిన రిజర్వేషన్ ఆనాడు కుల వివక్షతకు వ్యతిరేకంగా దానిని రూపుమాపడానికి అందులో ఉన్న 1267 ఉప కులాలకు ఇవ్వడం జరిగిందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాల్లో ఎస్సీలకు సరైన న్యాయం అందడం లేదన్నారు. వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని అన్నారు. కమీషన్ సిఫారసుల్లో తమ ఆవేదనను నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

# మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో మహిళపై దాడి

### నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు





**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త** కుటుంబ సభ్యురాలి అనారోగ్యానికి కారణం మంత్రాల ప్రబావమేననే తప్పుడు నమ్మకంతో మూఢ నమ్మకంతో అందుకు కారణమయిన మహిళను హతమార్చిన దారుణమైన ఘటన మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తలెఇపిన వివరాల ప్రకారం మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన ఎనుగుతల దయాకర్ భార్య ఎనుగుతల ఝాన్సీ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉంది.దానికి కారణం అదే గ్రామానికి చెందిన బెక్కంటి పుల్లమ్మ అనే మహిళ చేసే మంత్ర తంత్రాలు కారణంగానే ఝాన్సీ అనారోగ్యానికి గురైందనే మూఢనమ్మకంతో పుల్లమ్మను చంపితే కానీ తమ సమస్యకు పరిష్కారం లబించదు అని భావించిన కుటుంబ సభ్యులు పథకం ప్రకారం ఆమెను హతమార్చడానికి పూనుకున్నారు.ఝాన్సీ భర్త దయాకర్, అతని తండ్రి నరసింహ, తల్లి జయమ్మ, మామ మిడిదొడ్డి సత్తయ్యలు మొదటగా ఈ నెల 7న బెక్కంటి పుల్లమ్మ ఇంటికి వెళ్ళి గొడవ పెట్టుకుని చంపుతామని బెదిరించారు, అనంతరం ఈ నెల 9న పుల్లమ్మ కూలి పనికి వెళ్ళి వచ్చే దారిలో కాపుగాసి కత్తితో ఆమెపై దాడి చేసి శరీరమంతా గాయాలు చేసి చంపటానికి ప్రయత్నించారు.ఘటనాస్థలానికి పుల్లమ్మ భర్త యాదయ్య చేరుకోగా వారంతా అక్కడినుండి పారిపోయారు.క్షతగాత్రురాలి భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.మూఢ నమ్మకాలు, మంత్రాలు, బాణామతిని ప్రజలు నమ్మొద్దని, ఎటువంటి అనుమానాలు ఉన్నా తమ దష్టికి తీసుకురావాలని పోలసులు ప్రజలను కోరారు.అంతేకానీ అటువంటి వారిపై ఉన్న అనుమానాలతో దాడులు కానీ, చంపడానికి ప్రయత్నాలు గానీ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతికుమార్ ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలిపారు.

# మీడియా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి దుర్మార్గం

### మోహన్ బాబు కిచ్చిన పద్మ అవార్డును రద్దు చేయండి





**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ ॥** తండ్రి కొడుకులు తన్నుకొని కేసులు పెట్టుకుంటే వివరణ అడగడానికి వచ్చిన మీడియా జర్నలిస్టులపై స్వయంగా దాడి చేయడం దుర్మార్గమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జే) ఐ జే యు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. నాగార్జునసాగర్ లో మంగళవారం నాడు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగకుండా జర్నలిస్టులు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళే, గ్రామాల నుండి నగరాల స్థాయి వరకు జరుగుతున్నా అవినీతి అక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు వెలుగులోకి తీసుకొచ్చి ప్రజలకు తెలియజేసే ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులపై సినీ నటుడు మంచు మోహన్ బాబు దాడి చేయటం హేయమైన చర్య అని తండ్రి ప్రవర్తన బట్టి కొడుకులు ప్రవర్తన కూడా ఉంటుందని దానికి నిదర్శనమే మంచు మోహన్ బాబు కుటుంబమని ఆయన అన్నారు. ఇలా సినీ ఇండస్ట్రీలో మోహన్ బాబు కుటుంబం ఎంతోమంది పై దాడి చేసిందని, దాడికి గురైన బాధితులు ఎందుకులే వీళ్ళతో అని సర్ది చెప్పుకున్నారని అన్నారు. గతంలో బ్రాహ్మణులు కించపరుస్తూ దేనికైనా రెడీ సినిమా తీసి వివాదాస్పదమైన సంఘటనలు బ్రాహ్మణులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరసనలు తెలియజేస్తూ ఉన్న సందర్భంలో మోహన్ బాబు ఇంటి వద్ద ధర్నా చేయడానికి వచ్చిన బ్రాహ్మణ పురోహితులపై స్వయంగా మంచు విష్ణు, మోహన్ బాబు దాడి చేశారని ఆ సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సమాజం మోహన్ బాబుకు శాపనార్థాలు పెడుతూ శత్రు పీడ హోమం , పిండ ప్రదానాల కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారని. ఇదివరకు బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేసిన మంచు మోహన్ బాబు కుటుంబం ఇలానే పతనమవటం ఖాయమని శాపనార్థాలు పెట్టారని ఆయన అన్నారు. ఇప్పుడు మరలా జర్నలిస్టులపై దాడి చేయడం పాపాల పుట్టను మోహన్ బాబు పెంచుకుంటూ పోతున్నాడని అతనికి, అతని కుటుంబానికి భగవంతుడు తగురీతిలో శిక్ష విధిస్తాడని, ప్రజాస్వామ్యంలో నాలుగో మూల స్తంభమైన జర్నలిజం పై దాడి చేయడం అత్యంత ప్రమాదకరమని, అయ్యప్ప దీక్షలో ఉన్న ఎలక్ట్రానిక్ జర్నలిస్టుపై, మహిళా జర్నలిస్టులపై దాడి చేయడం క్షమించరానీ నేరమని, జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా వార్తలు సేకరించే క్రమంలో మోహన్ బాబు ఇంటికి వెళితే స్వయంగా అతను దాడి చేయడమే కాకుండా, బౌన్సర్లను, గూండాలను, రౌడీలను పెట్టి మీడియా మిత్రులపై దాడి చేయడం చట్టరీత్యా నేరమని దీనిపైన తక్షణమే ప్రభుత్వం మోహన్ బాబు, మంచు విష్ణు తదితర గుండాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు రీతిలో శిక్షించాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. మోహన్ బాబు కి గతంలో కేంద్ర ప్రభుత్వం 2007లో ఇచ్చిన పద్మశ్రీ అవార్డును తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజీ మార్గమే రాజమార్గం లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి ఎస్సై సంపత్ గౌడ్

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 11*



రాజీ మార్గమే రాజమార్గం కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదికని నాగార్జునసాగర్ విజయ పూరి టౌన్ స్థానిక ఎస్ఐ అన్నారు, నాగార్జునసాగర్ పట్టణ ప్రజలు లోక్ అదాలత్ ద్వారా కక్షి దారులు తమ కేసులకు సంబంధించి రాజి చేసుకోవడానికి ఈనెల 14వ తేదీన నిడమనూరు కోర్టు పరిధిలో నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్ ను వినియోగించు కోవాలని అన్నారు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదై ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న రాజి కేసులకు లోక్ అదాలత్ మంచి వేదిక, రాజీ మార్గమే రాజమార్గం కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదికని, కక్షిదారులకు డబ్బు,సమయం కూడా ఆదా అవుతుందని ఎస్సై పేర్కొన్నారు,

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ( యువజన క్రీడలు) నిర్వహించాలి

*నిడమనూరు డిసెంబర్11 ప్రభాతవార్త*



నిడమనూరు మండలం లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో గుర్రం. వెంకటేశం అధ్యక్షతన సీఎం కప్ క్రీడలు నిర్వహించడంపై సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో గురువారం అనగాతేది 12122024 రోజున స్థానికు ఉన్నత పాఠశాలలో ఉదయం10 గంటలకు ఆటల పోటీలు నిర్వహించబడునని ఇట్టి ఆటల పోటీలలో పాల్గొన్న వారిని సెలెక్ట్ చేసి జిల్లా స్థాయిలో పంపబడునని కబడ్డీ,ఖో ఖో మరియు వాలీబాల్ యువతీ యువకులకు నిర్వహించబడునని క్రీడల్లో పాల్గొను వారు ఆన్లైన్లో నమోదు చేసుకుని తప్పక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎంఈఓ ఎల్ వెంకన్న, ప్రధానోపాధ్యాయులు డి గౌతమ్, ఎర్రబెల్లి ప్రధానోపాధ్యాయులు వి రాములు పిడి లచ్చయ్య, నాగమణి, షరీఫ్, మోడల్ స్కూల్ వరప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన మేఘనాథ్ కుమార్ (20) మండలం లోని వట్టిమర్తి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడే కిందపడిపోయాడు. ఆసమయంలో అక్కడే పని చేస్తున్న శ్యాం సుందర్, మృతుడి సోదరులు అజిత్ కుమార్, పరమేశ్వరన్ కుమార్ లు వెంటనే గమనించి హుటాహుటిన చికిత్స నిమిత్తం నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మేఘనాథ్ కుమార్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు పరమేశ్వరన్ కుమార్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పటిష్ట భద్రత

సీఐ చరమంద రాజు.



**మఠంపల్లి డిసెంబర్ ॥ ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు అయిన మట్టపల్లి కృష్ణా నది వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని హుజూర్నగర్ సిఐ జి చరమంద రాజు అన్నారు బుధవారం చెక్ పోస్ట్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ వ్యాపారాలు అరికట్టేందుకు చెక్ పోస్ట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు నిరంతరం నలుగురు పోలీస్ సిబ్బందితో చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు గతంలో ఇద్దరు పోలీసులు ఉండగా మరో ఇద్దరిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అక్రమ వ్యాపారాలను అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు అక్రమ మద్యం గంజాయి గుట్కా పిడిఎస్ బియ్యం పట్ల చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు ఆయన వెంట ఏ ఎస్ ఐ బలరాం రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ

ఇద్దరుమృతి





**పెద్దవూర: డిసెంబర్॥ ప్రభాతవార్త** మండలంలోని శిరసనగండ్ల గ్రామ సమీపంలోట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలు అక్కడికక్కడే ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం నువ్వుల కట్టే లోడుతో పెద్దగూడెం వైపు నుండి కొత్తలూరు వైపు ట్రాక్టర్ వెళుతుండగా ఎదురుగా ద్విచక్ర వాహనదారులు వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు మృతులు మండలంలోని బస్సు రెడ్డి పల్లి గ్రామానికి చెందిన వారుగా తెలిసింది తుడుం రామలింగయ్య (40). దారం పరమేష్ (36) పోస్టుమార్టం నిమిత్తం నాగార్జునసాగర్ కమలానగర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు

# సరిహద్దుల వెంట అక్రమ రవాణా అరికడతాం

ఐజి మల్టీజోన్ II,సత్యనారాయణ

**కోదాడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ నుండి ఆంధ్రాకు గాని ఆంధ్రా నుండి తెలంగాణకు గాని ఎలాంటి అక్రమ రవాణాలు జరగకుండా అరికడతామని మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని రూరల్ సీఐ కార్యా లయాన్ని ఆయన తనిఖీ చేశారు కార్యాలయం పరిశీలించి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యాలయం నందు నిర్వహిస్తున్న పలు రికార్డ్స్ తనిఖీ చేసి సలహాలు అందించారు. రికార్డ్స్ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన భౌగోళిక మ్యాప్స్, నేరాలకు సంబంధించి హిస్టరీ షీట్స్, నేరాల నమోదులను పరిశీలించినారు. కేసులు పెండింగ్ ఉంచకుండా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయంలో రికార్డ్స్ నిర్వహణ, పోలీసింగ్ నిర్వహణ సక్రమంగా జరుగుతునందున



సిబ్బందిని, సి ఐ రజిత రెడ్డి ను అభినందించారు, సరిహద్దు ప్రాంతం ఎక్కువగా ఉన్న నేపద్యంలో, సన్న ధాన్యానికి తెలంగాణ ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున తెలంగాణ రాష్ట్రం లోకి ఆంధ్రా నుండి వరిదాన్యం రాకుండా కృషి చేస్తున్నామన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా పని చేస్తూ ఆంధ్రా వైపు నుండి ఇక్కడికి వరి ధాన్యం రాకుండా రైతులకు అండగా పని చేస్తున్నాము అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా కృషి చేస్తున్నాము, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై కేసులు నమోదు చేసి బియ్యం స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తరచుగా పిడిఎస్ బియ్యం అక్రమ దందా కు పాలడుతున్న నర్సింహారావు, జగదీష్ అనే నిందితులపై పిడీ యాక్ట్ పెట్టడం జరిగినది అన్నారు. పిడీఎస్ బియ్యం దందా చేస్తున్న వారిని గుర్తించి సూర్యాపేట జిల్లాలో బుధవారం మరో 6 గురు వ్యక్తులనుఅదుపులోకి తీసుకున్నామన్నారు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు నుండి పెద్ద మొత్తంలో వస్తున్న గంజాయి నిరోధించడం, పోలీసు నిఘా బాగా పెరిగి పెద్దమొత్తంలో తరలించే గంజాయి సీజ్ చేస్తున్నందున నేరస్తులు గంజాయిని కొద్ది మొత్తంలో బైక్ లపై తరలిస్తున్నారు ఇలాంటి దందా పై మరింత నిఘా ఉంచామన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు. అక్రమ కార్యకలాపాలను, అక్రమ రవాణాను నిర్మూలిస్తామని తెలిపినారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సి ఐ రజిత రెడ్డి, మునగాల సిఐరామకృష్ణా రెడ్డి, హుజూర్నగర్ సీఐ చరమంద రాజు, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము, సబ్ డివిజన్ స్టేషన్ ల ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సీఎం కప్ క్రీడలు



తహశీల్దార్ హిమబిందు

**అనంతగిరి డిసెంబర్ 11 ప్రభాత వార్త:** మండలంలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికతీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందనీ తహశీల్దార్ హిమబిందు అన్నారు.బుధవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ అధ్వర్యంలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలను తహసిల్దార్ హిమబిందు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలానే ఉద్దేశ్యంతో సీఎం కప్ 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముందుగా మండల స్థాయిలో మూడు రోజులపాటు కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.అక్కడా ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర స్థాయిల్లో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు.గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి అనంతగిరి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సుష్మ, ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు, శాంతినగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జయ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీలు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభ పరీక్ష

*కోదాడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:*



తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలను పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 60 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు.పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారులు మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లాస్థాయి పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 22న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, మండలవిద్యాధికారులు సలీం షరీఫ్,శ్రీనివాసరావు, గురవయ్య, వెంకటేశ్వర్లు,ఉపేందర్, ప్రసాద్, ధనమూర్తిఅన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో సురేష్, మోనిక,తెలుగు మీడియం పల్లవి, సమీరా, రెసిడెన్షియల్ విభాగం వరుణ్ తేజ, రోహిణి లు ఆరుగురు రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

*నడిగూడెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త.*



ఓపెన్ సైట్ రైఫిల్ షూటింగ్ అండర్19 బాలికల విభాగంలో మండలంలోని కరివిరాలకు చెందిన ఇంటర్ విద్యార్థి బి. వెన్నెల జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న వెన్నెల కాంస్య పథకం సాధించి మూడవ స్థానంలో నిలిచింది. జనవరి 1న మధ్యప్రదేశ్లోని భూపాల్లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో బాలిక పాల్గొంటుందని ప్రిన్సిపల్ మద్దూరి సాయిశ్వరి తెలిపారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బుధవారము బాలిక వెన్నెలను ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయికి ఎంపిక కావటము పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ నాగయ్య కోచ్ నాని బాలిక బంధువులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# పారదర్శకంగా నిర్వహించాలి

*మునగాల డిసెంబర్ 11 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీవో సూర్య నారాయణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణగూడెం కృష్ణా నగర్ గ్రామాలలో ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని కోరారు. సర్వే సక్రమంగా నిర్వహించా లన్నారు .ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పంచాయతీ కార్యదర్శులు రజిత, సైదులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి



**అనంతగిరి డిసెంబర్ 11 ప్రభాత వార్త :** హైదరాబాద్ నగరంలో న్యూస్ కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని వీటిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని మీడియాపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు వెలికితీస్తుంటే తట్టుకోలేని కొందరి వ్యక్తులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు.ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని జర్నలిస్టులపై దాడులు జరిగితే శిక్షలు కఠినంగా ఉంటాయని భయం వారిలో ఏర్పడే విధంగా చట్టాలు చేయాలని ఆయన కోరారు.

# లబ్ధిదారుల ఎంపికకు సర్వే

*నడిగూడెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త.*



ఇందిరమ్మ గృహాలు మంజూరు గాను దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కు గాను మండలంలోని పలు గ్రామాల్లో సర్వే జరుగుతుంది. ఈ నెలాఖరునాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఈ మేరకు యాప్ లో వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో సర్వే కొనసాగుతుంది. బుధవారము సర్వేను కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ఇన్చార్జి తాసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న వారందరినీ విచారించి వాస్తవాలను యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భగవద్గీత జయంతి ఉత్సవాలు

రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిసారి ఉప్పల పెద్ద పోచయ్య 18 సంవత్సరాలు నిర్వహించగా, ఆయన కోరిక మేరకు రెండవసారి 18 సంవత్సరాలపాటు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులు కార్యక్రమాన్ని చేపట్టారు. 18వ, సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాస్త్రి వాచనం, కలశ స్థాపన, దేవతా ఆహ్వానం, శ్రీ స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, గీతా హోమము పల్లకి సేవ, శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రత్యేకంగా భజనలు మంగళహారతులు ఆశీర్వచనం మహానివేదన తీర్థప్రసాద వినియోగం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలి వేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, రామన్న పంతులు పూజారి కార్యక్రమాలు జరుపగా శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగింది. శ్రీమద్ భగవద్గీత తో ఊరేగింపు నిర్వహించారు. భవద్గీత చుట్టూ 18 దీపాలతో పూలతో అలంకరించారు. భగవద్గీత సారాంశాన్ని రామన్న పంతులు వివరించారు. ప్రతినిత్యం కనీసం ఐదు భగవద్గీత శ్లోకాలు పఠించాలని ఆయన కోరారు.



18 సంవత్సరాల పాటు భవద్గీత నిర్వహించిన రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులను సత్కరించారు. హోమంలో పాల్గొన్న బిరుసుదర్శన్, బల్ల దామోదర్ దంపతులకు సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. వచ్చే ఏడాది నుంచి 18 సంవత్సరాలపాటు ఆలయ పక్షాన మూడవసారి గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం మండల అధ్యక్షులు నంగునూరు రాజేశ్వర్ ముగ్గురు కలిసి వచ్చే ఏడాది మొదటి శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలను సొంత ఖర్చులతో ఘనంగా నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి భువనగిరి నుండి శైవ క్షేత్ర వనితశక్తి మహిళా బృందం పాల్గొన్నారు..

## చల్లూరు లో బిజెపి బూత్ అధ్యక్షుల ఎన్నిక

రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య సమావేశం బుధవారం జరిగినది.ఈ సమావేశము లో బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 107 బూత్ అధ్యక్షులు గా గంగు.జలెందర్ రెడ్డి, 108 బూత్ అధ్యక్షులు గా ఉచ్చేంతల. రాజు స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు , ముఖ్య అతిథి గా మండల అధ్యక్షులు దాచేపల్లి.రాజు హాజరై మాట్లాడుతు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపి చాలా గ్రామ పంచాయతీ లను గెలవడం కోసం కృషి చేయాలని , వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలిచి ముఖ్యమంత్రి కావాలని ఆశించారు. అందుకే ఇప్పటి నుండి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఉపసర్పంచ్ లు బింగి. శ్రీనివాస్, బూర్గు.శేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెందు. భగవంత్ రెడ్డి పాలుగొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పెంట. నాగరాజు, మహేశ్వరం. సిద్దులు, సుధాకర్ ,గణేష్, శాపల.వినోద్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ఉప్పల. కిరణ్, శాప.మల్లేశం, సార్ల. రాదాకృష్ణ, ఉచ్చేంతల. గణేష్, పెంట. భాస్కర్, వల్లకాటి. శ్రీను లు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారకై ఐక్యమవుదాం



**అనంతగిరి డిసెంబర్ ॥ ప్రభాత వార్త:** రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ యూనియన్ కొరకు కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా నాయకులు తహశీల్దార్ ఆంజనేయులు అన్నారు.బుధవారం అనంతగిరి కార్యాలయాల్లో సంఘ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు రెవెన్యూ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రెవెన్యూ ఉద్యోగులు సిద్ధంగా సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ హిమబిందు,డిటి శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, రమేష్, మంజుల, రాధిక, సరస్వతి, విక్రమ్కుమార్, వీరన్న,సునీత,హరి,మల్లేష్,రమేష్ పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాద దంపతులు



కట్టంగూర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కట్టంగూర్ ఆవాస పరిధిలోని మిరసాహెబ్ గూడెంనకు చెందిన గుండు హరీష్ గౌడ్ వివాహానికి కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద వద్మ యాదగిరి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుండు పరమేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు గుండు శేఖర్ గౌడ్, బోయపల్లి ఎల్లయ్య గౌడ్, మాద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గరిడేపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త



తెలంగాణ ప్రజలను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా మోసం చేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మీసాల సైదులు కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆయన బుధవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వాటిని నెరవేర్చకుండా తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన తో రాష్ట్రానికి కనీసం అప్పులు పుట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ఇచ్చిన హామీలను తప్పించుకునేందుకు పథకాలు పన్నుతున్నారు తప్ప హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు దేవతలా ఉండే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ సమాజ ఆత్మ గౌరవాన్ని కించపరిచారని తెలిపారు. కాంగ్రెస్ పాలకుల తీరు తెలంగాణ సమాజానికి ఏడాదిలోపే అర్థమైందని సరైన సమయంలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సీనియర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నాయకులు రాపోలు నవీన్ కుమార్, రామ్ సైదులు, పల్లె పంగు నాగరాజు, బొలిశెట్టి సుధీర్, లంకె పల్లి నాగార్జున, రేవూరి వీరస్వామి, మీసాల వెంకన్న, అశోక్ నాయక్, వాసు, రామస్వామి, నాగుల్ మీరా, నగేష్, సుందరయ్య, సతీష్, రవి, లాజర్, పిచ్చయ్య తో పాటు సోషల్ మీడియా వారియర్స్ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**నడిగూడెం, డిసెంబర్ ॥, ప్రభాతవార్త.** సీఎం కప్ ఆటల పోటీల్లో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన వాలీబాల్ క్రీడల్లో కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిగూడెం బాలుర జట్టు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు క్రీడల విభాగపు ఫిజికల్ డైరెక్టర్ సునీత మండల విద్యాధికారి ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ క్రీడా కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు షేక్ . జాన్ పాషా,కళాశాల క్రీడా విభాగపు బాధ్యులు, అధ్యాపకులు డి .శ్రీనివాసరావు, వృక్షశాస్త్ర అధ్యాపకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజే

తతుర్కపల్లి, డిసెంబర్ 11 ప్రభాత వార్త



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన గడ్డమీది రామకృష్ణ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోరెడ్డి అయోధ్య రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శీను, కోట ఉప్పలయ్య, గడ్డమీద యాదగిరి ,భూక్య రమేష్, కోట భాస్కర్ ,కోట పవన్, కోట కనకరాజు, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా హనుమాన్ విగ్రహ శంకుస్థాపన

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త:



మండలంలోని బూరుగడ్డలో అభయాంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు కోసం శంకుస్థాపన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మాట్లాడుతూ పూర్వం గ్రామంలో101 దేవాలయాలు ఉండి నిత్యపూజలందుకునేవని తెలిపారు . కాలక్రమేణ జీర్ణావస్థకు చేరుకున్నాయని దాతల సహకారంతో పునర్నించి దేవాలయాలన్నిటికి పూర్వవైభవము తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగా 21 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ , యరగాని బిక్షం , సుజాత, యరగాని గురవయ్య గౌడ్ ,యరగాని నరసింహారావు,ఉష, మంత్రిప్రగడ అప్పారావు ,శ్రీలత, గిరిజ కుమారి, యరగాని గోపి, సోమ గాని మట్టపల్లి, సోమగాని నాగరాజు, బత్తిని శివాజీ, సురభి గురవయ్య, షేక్ అలీ, యరగాని సతీష్, రాగం లింగయ్య, యరగాని రామస్వామి భక్తులు అందరు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి విరాళం

నడిగూడెం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త).



స్థానిక శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం కు అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన వల్లెపు శ్రీనివాస్, శ్రావణి 50 కట్టల సిమెంట్ బస్తాలను బుధవారం విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. కళ్యాణ మండపం నిర్మాణం జరుగుతున్నందున దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం కార్యదర్శి వెంకన్న సభ్యులు దయాకరు, సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి


నడిగూడెం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త).



రాజీమార్గమే రాజమార్గమని కేసులలో పట్టింపులకు పోకుండా రాజీపడేందుకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. ఈనెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా నడిగూడెం స్టేషన్లో నమోదైన కేసులకు సంబంధించి న వారు లోక్ అదాలత్ కు హాజరై రాజీ పడాలన్నారు. పెట్టి కేసులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారు కూడా ఈ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీపడి కేసులను మాఫీ చేసుకోవాలి అన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

కోదాడ, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):



ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను వెంటనే అమలు చేయాలని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు.మంగళవారం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీం అక్తర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జనాభా దామాషా ప్రకారం అధిక శాతం ఉన్న మాదిగలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ వెంటనే చేపట్టాలని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. ఎస్సీ లో ఉన్న 59 ఉప కులాలకు న్యాయం చేయాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ అధ్యక్షుడు నందిగామ ఆనంద్,ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు,నందిపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)



మండలంలోని పామును గుండ్లకు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పు రాములు గౌడ్ గారి కుమారుడి వివాహానికి నగరికల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసి తరాల బలరామ్, పాములు ముండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చెరుకు నరసింహ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల చంద్రయ్య, కనుకుల భాస్కర్ రెడ్డి, కొప్పు రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

నిడమనూరు డిసెంబర్11 (ప్రభాతవార్త



నిడమనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో నిడమనూర్ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు మరియు ఊట్కూర్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ్ విజయకుమార్ గౌడ్ తన పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ డెలికేట్ మెంబర్ ముంగి శివ మారయ్య,బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటరమణ, నర్సిరెడ్డి, సైదులు, రవి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం

పెద్దవూర, డిసెంబరు 11 (ప్రభాతవార్త):



క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఎంపీడీవో, తహసీల్దార్ ఉమాదేవి, సరోజ పావని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ విభాగంలో క్రీడలను నిర్వహించి బెస్ట్ క్రీడాకారులను జిల్లాకు పంపించామని తెలిపారు. మొత్తం 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ డిస్ట్రిక్ సెక్రటరీ విమల, స్థానిక పాఠశాల పిజికల్ డైరెక్టర్ శివరాం, శోభరాణి, లెనిన్, మురళి, అలివేలు తదితరులు పాల్గొని క్రీడలను విజయవంతం చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి

హాలియా, (ప్రభాతవార్త, డిసెంబర్ 11:



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా ప్రభుత్వం చర్యలు జరపాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి బుధవారం హాలియాలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబీవీ పాఠశాలలో సిబ్బంది లేక పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమ్మెతో విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని పట్టింపులకు పోయి సమ్మె నిర్వీర్యం చేస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా గురుకుల, సంక్షేమ హాస్టల్లో సరఫరా చేసిన బియ్యం లో అక్కడక్కడా న్యాయం లోపిస్తుందని దాంట్లో అధికారులు చొరవ చూపాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే మెనూ పాటించాలని ఆలా కాకుండా కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి సస్పెండ్ చేయాలని వినతిలో కోరారు. వినతి సమర్పించిన వారిలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్, కోరే రమేష్ తదితరులు ఉన్నారు.

## రామాలయంలో భక్తిశ్రద్ధలతో గీతా జయంతి

కొండమల్లేపల్లి, డిసెంబర్ 11 (ప్రభాతవర్త :



గీతా జయంతి సందర్భంగా బుధవారం స్థానిక చౌరస్తాలో గల శ్రీ సీతారామాంజనేయ చంద్ర మౌళీశ్వర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గీతా సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గీతా యజ్ఞం, భగవద్గీత పారాయణం, లలిత, విష్ణు సహస్రనామాలు తదితర పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో గీతా సమాజం అధ్యక్షురాలు కల్లు అండాలు, చిత్తరంజన్ రెడ్డి, సుభద్ర, కాలం ప్రతాప్ రెడ్డి, కామిశెట్టి పాండరయ్య, దాచేపల్లి వెంకటేశ్వర్లు, లోకేష్, దేవేందర్ రెడ్డి, దుండిగల్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీలో నల్లగొండ జట్టు హ్యాట్రిక్


హాలియా, (ప్రభాతవార్త, డిసెంబర్ 11:



తెలంగాణ రాష్ట్ర మహిళల 71 వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలలో నల్గొండ జిల్లా మహిళా కబడ్డీ జట్టు హ్యాట్రిక్ సాధించి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ చరిత్రలో సంచలనం సృష్టించిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్. భూలోకరావు, జి. కర్తయలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ చరిత్రలో నల్లగొండ జిల్లా మహిళల జట్టు 20 ఏళ్లలో 14 సార్లు ఛాంపియన్షిప్ సాధించి తెలంగాణలో అగ్రగామి జిల్లా జట్టుగా వెలుగొందుతుందన్నారు. రాష్ట్ర కబడ్డీ చరిత్రలో జిల్లా మహిళలు సబ్ జూనియర్, సీనియర్ మహిళలు జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొనడం విశేషం అన్నారు. ప్రస్తుత ఛాంపియన్షిప్ సాధించిన కబడ్డీ జట్టుకు ఎండి అన్వర్ ఖాన్ కోచ్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూలోకరావు, కర్తయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వీరేశం, మహేందర్ రెడ్డిలకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనాధాశ్రమం లో అన్నదానం

మునగాల డిసెంబర్ 11 (ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ బొల్లు రాంబాబు, రజని దంపతుల మనుమడు చిరంజీవి మాస్టర్ పావన వినంద్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ రావిళ్ళ సీతారామయ్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాధాశ్రమం లోని అనాధలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. మనుమడి జన్మదినం సందర్భంగా అనాధాశ్రమం లో అన్నదానం ఏర్పాటు చేసిన శ్రీ బొల్లు రాంబాబు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో,గిఱిబిలినిటి సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హమీద్ ఖాన్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె విద్యాసాగర్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ మండల శాఖ కార్యదర్శి శ్రీ పి రఘు వరప్రసాద్, సీనియర్ సిటిజన్స్ కోదాడ డివిజన్ అధ్యక్షులు శ్రీ గద్దం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ యం.వెంకటేశ్వర్రావు ,ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :*

ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ కులాల్లోని ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల ఏక సభ్య కమిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ విచారణకు విచ్చేసిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా. జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం ఆయన ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై న్యాయమైన డిమాండ్ అని, ఈవర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలే అమలు చేసుకోవచ్చని తీర్పును ఇచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తెలంగాణలో వెంటనే అమలు చేస్తామని చెప్పి మాట తప్పి, ఏకసభ్య



కమిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ తో కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అందుగుల ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ, నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రఘుమారెడ్డికి ఘన సన్మానం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :*



ఇటీవల నిర్వహించిన ఆన్ లైన్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డిని బుధవారం ఆగ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు చీమల సతీష్ యాదవ్ పలువురు సంఘం సభ్యులతో కలిసి ఆయనకు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివకుమార్, పంది భాస్కర్, మేడబోయిన నరేష్, గోలి నరేష్, వీరమల్ల కిరణ్, రూపని అజిత్, వెల్డి భానురెడ్డి, గాదె ప్రశాంత్, వెన్నపూసల శ్రీశైలం, మెట్టు మధు, మేడబోయిన సిద్దు, దేవిరెడ్డి అనిల్ రెడ్డి, దేవరపల్లి నవీన్ రెడ్డి, కొండ రాజు, గోశిక అక్షయ్, చిర్రగోని యశ్వంత్, చిన్నం వెంకటేష్, మెరుగుమల్ల నిఖిల్, వడ్డేపల్లి చింటు, టేకుల భన్నీశ్వర్ రెడ్డి, గుండ్లపల్లి సైదులు, కంచుకొమ్ముల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా నరసమ్మకు పలువురు నివాళులు

*చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు జిట్టా స్వామి, బిక్షం, దుర్గేశ్ ల తల్లి జిట్టా నరసమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ధైదా రవీందర్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఇబ్రహీం, సిపిఎం నాయకులు జిట్టా నగేష్, సిపిఐ నాయకులు ఎస్కే షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లీ సత్తయ్య, దేశపాక రాజేష్, పోకల ఏసురత్నం, దాసరి నరసింహ,కృష్ణయ్య, గంట శ్రీనివాస్ రెడ్డి, జంపాల వెంకన్న, గణేష్, జావిద్,నరసింహ,మల్లేష్,విష్ణు,ఆనంద్,సైదులు,పశుపతి తదితరులున్నారు.

# నేడు అఖిల పక్ష సమావేశం

**చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాల జాబితాను ఈనెల 7న విడుదల చేశారు. ఈ జాబితాపై అభ్యంతరాలను తెలుపుకోవడం వివిధ పార్టీల నాయకుల తో సమావేశాన్ని నేడు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయలక్ష్మి తెలిపారు. మండలంలోని అన్ని పార్టీల నాయకులు సమావేశం హాజరై తమ అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని ఆమె సూచించారు.

# ప్రారంభమయిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభమయ్యింది. అన్ని గ్రామ పంచాయితీలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బుధవారం గ్రామపంచాయితీ కార్యదర్శి సుభాన్, సంబంధిత సిబ్బందితో కలిసి నార్కట్‌పల్లి గ్రామపంచాయితీలో సర్వే నిర్వహించారు.

# ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప మహాపడిపూజ

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*





నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవస్థానంలో 23వ మండల పూజా మహోత్సవం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గాన కోకిల రమణ గురుస్వామి ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురుస్వాముల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహింపబడినవి. కార్యక్రమాలలో భాగంగా తెల్లవారుఝామున గణపతి హోమం, పంచ వాయిద్యాలతో పట్టణములో ఊరేగింపు, స్వామి వారికి పంచామృతాభిషేకములు, అన్నప్రసాద వితరణ, సాయంకాలం పుష్పాభిషేకము, పదునెట్టాంబడి, మహాపడి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దాతలు తేరటుపల్లి హనుమంతు సుభద్ర, వర్రె కిరణ్ రాధికల సహకారంతో అన్నదాన సత్రం గ్రానైట్, అర్ధం సత్యనారాయణ కృష్ణవేణిల సహకారంతో అయ్యప్ప స్వామికి మకరతోరణం, బైరోజు శ్రీనివాసాచారి, కుర్మిళ్ళ రఘురాంమూర్తి అపర్ణ లు నగర సంకీర్తన, పుష్పములకు సహకారాన్ని అందించగా, అన్నదాతలు గనగాని నర్సింహ్మా నిర్మల, సోమ సుఖేందర్ రెడ్డి సునిత, మనిగారెడ్డి సుభాష్ అనితల సహకారంతో ఏర్పాటు చేయడమే కాకుండా పూజోత్సవాల నిర్వహణకు అనేక మంది దాతలు సమ సహాయ సహకారాలతో దాతృత్వంతో ఆర్థికంగా, వస్తు రూపేణా సహాయ సహకారాలను అందించినందుకు దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాలలో దాతలు పసునూరి దయాకర్ వాసవి, అర్ధం శ్రీనివాస్ రాజేశ్వరి, చల్ల శ్రీనివాస్ రాణి, మనిగారెడ్డి సుభాష్ అనిత, బంధం రాంమూర్తి పద్మ, వెంటకరామయ్య విజయకుమారి, రమేష్ లక్ష్మి, ఉప్పల యాదగిరి పద్మ, స్వామి రేణుక, కంచర్ల ఈశ్వరయ్య లక్ష్మి, కమ్మాలపల్లి అంజయ్య శంకరమ్మ, దేవరశెట్టి సాయిదేవాన్ష్, యాళ్ళ మల్లేష్ కుటుంబ సభ్యులు, నిమ్మనగోటి శంకర్, గున్‌రెడ్డి లింగాఎడ్డి, డి.జి.అజయ్, బానోత్ మోహన్ విజయ, నడింపల్లి యాదయ్య కుటుంబ సభ్యులు, ఆర్చకులు నాగేశ్వర శర్మ, ధర్మకర్తలు, గ్రామస్థులు, మండలంలోని అయ్యప్ప మాలాధరులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమంలో ఇంటి సర్వేలో పాల్గొన్న గాజుల సుకన్య

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్*



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలో భాగంగా దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల స్వంత ఇంటి కల ఇందిరమ్మ గృహనిర్మాణం కార్యక్రమం ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నాయకత్వం లో నకిరేకల్ పట్టణం 4వ వార్డు లో ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు ప్రజా పాలనలో అప్లికేషన్ చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ అధికారులతో కలిసి ఇంటి సర్వే లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

# బి జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## బి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత బచ్చుపల్లి గంగాధర్ రావు



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ ॥** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో తన ఆత్మీయులు షేక్ నస్సీర్ అకాల మరణంచెందగ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అన్ని విధాల అండగా వుంటానని భరోసానిచ్చి, తక్షణ ఖర్చుల నిమిత్తం పదివేయిల రూపాయల ఆర్థిక సహాయం అందించిన (ఈకార్యక్రమంలో) గ్రామ పెద్దలు తండు వీరయ్య బచ్చుపల్లి మునేందర్ రావు పెద్దమేతరి వెంకన్న కొప్పుల వెంకన్న ,బొస్క రాములు నకిరేకంటి అంజయ్య , కందికంటి రమేష్ ,కందికంటి నర్సింహ కందికంటి ఎల్లయ్య పూల శ్రీకాంత్ ,బచ్చుపల్లి సుమన్ రావు బొస్క సైదులు పాల్గొన్నారు.

# సోషల్ సైన్సెస్ రిసర్చ్ మెథాడాలజిపై పది రోజుల శిక్షణ

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో యువ అధ్యాపకులకు మరియు పరిశోధకులకు రిసర్జ్ మెథడాలజిపై 10 రోజుల శిక్షణ కార్యక్రమం నేటి నుండి నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి తెలిపారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని పరిశోధనలు నిర్వహించడంతో పాటు విశ్వసనీయత కలిగిన ప్రచురణలపై దేశవ్యాప్తంగా పరిశోధన రంగంలో నిష్ణాతులచే శిక్షణ అందించే కార్యక్రమంలో కేవలం 30 మందికే అవకాశం కల్పించినట్లు కోర్స్ కోఆర్డినేటర్ మిర్యాల రమేష్ తెలిపారు. ఉత్తమ పరిశోధనలకు విషయ పరిజ్ఞానంతో పాటు పరిశోధన మెలుకువలు అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయుక్తమని అన్నారు.

# నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తా





**రాష్ట్ర ఎస్ సి ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ ll** బుధవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి జిల్లా నల్గొండ జిల్లా ఎస్ సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను సమర్పించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని అన్నారు. ఇదివరకు రంగారెడ్డి, తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్ కు వారి అభిప్రాయాలను తెలియ జేయవచ్చని అన్నారు. కాగా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 245 మంది వ్యక్తిగతంగా,కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ నల్గొండ మండలం చర్లపల్లి బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని, ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, అన్ని విద్యా సంస్థల్లో ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదని, తాము చదువుకునే రోజుల్లో ఇలాంటి వసతులు లేవని, అందువల్ల బాగా చదువుకొని ఉన్నత స్థానంలోకి రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిల చదువు, సౌకర్యాలు, భోజనం, తదితర అంశాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చర్లపల్లి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు బాగున్నాయని, విద్యార్థినిలు సైతం బాగా చురుకుగా ఉన్నారని అన్నారు.కాగా ఎస్ సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్ సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్ సి కార్పొరేషన్ ఈడీ, జిఎం కోటేశ్వరరావు, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవో అశోక్ రెడ్డి లు స్వాగతం పలికారు . వీరి వెంట రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యాలయం సుపరింటెండెంట్ సజ్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఏకసభ్య కమిషనర్ కు వినతి పత్రాలు అందజేత

***కొండ మల్లె పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 11***

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పైన రాష్ట్ర ప్రభుత్వ వేసిన ఏకసభ్య కమిషన్ బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటుచేసిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏకసభ్య కమిషనర్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ గారికి స్వయంగా కలిసి దేవరకొండ డివిజన్ మాల మహానాడు అధ్యక్షులు యేకుల సురేష్ తమ అభిప్రాయ వినతి పత్రాలు అందజేశారు . అదేవిధంగా ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ నుండి అన్ని మండలాల గ్రామాల మాల మహానాడు కమిటీ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి ఏకసభ్య కమిషన్ కు వినతి పత్రాలను అందజేశారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధం . రాజ్యాంగంలోని షెడ్యూల్ కులాలు కల్పించిన 15 రిజర్వేషన్ పూర్తిగా అంటరానితనం వివక్షతకు దేశ వ్యాప్తంగా ఉన్న 1267 కులాలను ఒకే జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించారు బాబా సాహెబ్ అంబేద్కర్ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల గడిచిన ఎస్సీలకు కల్పించిన పదిహేను శాతం రిజర్వేషన్లు పూర్తిగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని గతంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన అది చెల్లదని సుప్రీంకోర్టు 2004లో తీర్పు ఇవ్వడం జరిగింది. 341 ఆర్టికల్ ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శాసనసభల్లో, పార్లమెంట్లో 2/3 వంతు మెజార్టీతో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత ఎస్సీ వర్గీకరణ చేయాలని గతంలో ఐదుగురితో కూడిన ధర్మాసనం చెప్పడం జరిగింది. భారతదేశంలోని పౌరులందరు సోదర భావంతో కలిసిమెలిసి ఉండే దిశలో న్యాయవ్యవస్థ పనిచేయాలి . 1267 కులాల్లో అత్యధికంగా వెనుకబడిన




వారిని గుర్తించి ప్రత్యేక గ్రాంట్ లు పెట్టి వారిని అభివృద్ధి పథంలోకి ప్రభుత్వాలు నడిపించాలి గాని వర్గీకరణ పేరుతో ఇలా ఎస్సీల మధ్య చిచ్చు పెట్టకూడదు , ప్రైవేట్ రంగంలో ఎస్సి రిజర్వేషన్లు అమలు చేయాలి. బిజెపి ప్రభుత్వం ఎస్సీల మధ్యలో చిచ్చుపెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా దొడ్డి దారిలో ఇచ్చిన తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అని వారి వినతిపత్రంలో తెలియపరిచారని దేవరకొండ డివిజన్ మాల మహానాడు అధ్యక్షులు యేకుల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా దేవరకొండ డివిజన్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏకుల రాజారావు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏ కుల సురేష్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కన్వీనర్ బోయినీ చంద్రమోళి, మాల మహానాడు డిండి మండల అధ్యక్షులు నారిమల్ల మల్లేష్,పెరుమాళ్ళ అనిల్ కుమార్, గోరటి అంజయ్య, రెడ్డిమల్ల శ్రీశైలం, చేపూరి మురళి ,అంజి తదితరులు పాల్గొన్నారు

## ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలకు విశేష స్పందన

**మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ ll** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నల్గొండ ప్రీమియర్ లీగ్5 పోటీలకు విశేష స్పందన లభిస్తుందని నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బోని రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం ఎన్జి కళాశాలలోని జరుగు తున్న క్రికెట్ లీగ్ దశ పోటీలను పరిశీలించి అనంతరం క్రీడాబి మానులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారని అన్నారు. పట్టణ ప్రజలు, వివిధ ప్రాంతాల క్రీడల అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్రీడా పోటీలను తిలకిస్తూ క్రీడాభిమానాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి క్రీడా పోటీల్లో మొత్తం 64 జట్లు పాల్గొన్నా యని పేర్కొన్నారు. ఈనెల 20 వరకు క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆర్గనైజర్స్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, ప్రదీప్ నాయక్, ఆలకుంట్ల మోహన్ బాబు, ఏర్పుల రవి, ముత్తినేని నాగేశ్వరరావు, బోనగిరి ప్రభాకర్, శ్రీధర్, ఏర్పుల శ్రవణ్ పాల్గొన్నారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి**



**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ ll:** ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తెలుగు పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు ఆలస్యం లేకుండా డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు. ప్రతి రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తలెత్తిన ఫోన్ చేస్తే స్పందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## బూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేస్తాం




**కట్టంగూర్, డిసెంబర్ ll, ప్రభాతవార్త** మండలంలో భారతీయ జనతా పార్టీని బూతు స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని 193, 194, 197 బూతులకు కమిటీ అధ్యక్షులను నియామకం చేశారు. ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు అంకితభావంతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులకు సూచించారు. 193వ బూత్ అధ్యక్షుడిగా బొడ్డుపల్లి కోటేశ్వర్, 194వ బూత్ అధ్యక్షుడు పల్లె గోపీనాథ్, అదేవిధంగా 197వ బూత్ అధ్యక్షుడు ఉప్పల సాయిలును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సమావేశంలో సంస్థాగత ఎన్నికల అధికారి నీలం నాగ రాజ్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు కోమటి భాస్కర్, బత్తిని నాగరాజు, సీనియర్ నాయకులు బసవోజు వినోద్, ఫర్నె సంతోష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఉబ్బనివెంకన్న, అంతటి రాజు, యరుకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ ఆటల పోటీలు

***చిట్యాల, డిసెంబర్ 11, ప్రభాతవార్త***

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలను మండలంలోని పెద్దకాపర్తి జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి జయలక్ష్మి తెలిపారు. ఇప్పోటీలను ఉదయం 10 గంటలనుండి నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు.

## జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండించాలి

రామన్నపేట, డిసెంబర్ 11 (ప్రభాతవార్త

ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరుగు వెంకటేశం శివరాత్రి రమేష్ సినీ నటులు మంచు మోహన్ బాబు జర్నలిస్టుపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరుగు వెంకటేశం శివరాత్రి రమేష్ టియూడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఎండి గౌస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సహనం కోల్పోయిన మోహన్ బాబు జర్నలిస్టులపై దాడి చేయడానికి మానవ హక్కుల ఉల్లంఘన గా మీడియా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియాపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని వీటిని ప్రభుత్వం తీవ్రంగా తీసుకొని మీడియాపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులో ప్రజల సమస్యలు వెలికి తీసుకుంటే తట్టుకోలేని కొందరు వ్యక్తులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని , సెలబ్రిటీలు జాగ్రత్తగా ఉండాలని ఇంట్లో తిరిగితే కుటుంబ సమస్య కానీ రోడ్డు మీద పడి పోలీస్ స్టేషన్లో పాలై తే ఆ తర్వాత అది బహిర్గతంగా న్యూస్ అవుతుందని వారు గ్రహించాలి అని హితవు పలికారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వారు కోరారు. ఈ సమావేశంలో టి యు డబ్ల్యు జే మండల ప్రధాన కార్యదర్శి జింకల శ్రీనివాస్ క్లబ్ ఉపాధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి కోశాధికారి ఎండి తక్యుద్దీన్ కొండ మల్లేశం పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన పైల సోమిరెడ్డి.

మోత్కూర్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు పైల సోమిరెడ్డి అన్నారు మంగళవారం నిరుపేద కుటుంబాలైన వారాల అంజయ్య ఎండి అఫ్జాద్ కుటుంబాలకు ఒక లక్ష ఇరవై వేల రూపాయల చెక్కులను పైల సోమిరెడ్డి అవిశెట్టి అవిలిమలు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు,12 వార్డ్ కౌన్సిలర్ కురేళ్ల కుమార్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మార్కెట్ డైరెక్టర్ ఎండీ. సమీర్, వికీగీ, మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, గద్దం లక్ష్మయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్, కుకునూరి విష్ణువర్ధన్ రెడ్డి, గుండు శ్రీను, సేవదల్ అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య, ఎండీ సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిషాల అనిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలోజు శేఖర్ చారి, ఎండీ. జానీ, బీసు రాహుల్, ఎండీ.ఆసిఫ్, అన్నెపు నర్సింహ, బుశిపాక నరేష్, తెలకలపల్లి రాజు, హనుమకొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.

### సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్.

మోత్కూర్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త



ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించి, వారికి ఫిక్స్డ్ వేతనం 18 వేలు అమలు చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... ఆశావర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చెయ్యాలని చేస్తున్న ఆందోళనలను, అరెస్టులతో, నిర్బంధాలతో అడ్డుకోవం సరికాదని, కార్మిక సంఘాలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఆందోళనలు చేస్తుంటాయని దాని స్వాగతించి పరిష్కరించుటానికి చొరవ చూపాలని అన్నారు. ఆశాలకు కనీస వేతనం రూ 26000/ లు ఇవ్వాలని లేబర్ కమిషన్ ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిందని, కాని ఆచరణలో అమలు కాలేదని, కనీసం రూ 18000/లు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని ఆశాలు కోరుతున్నారని, వారు ఇప్పటికే ఫల్స్ పోలియో, లెప్రసీ, తదితర కార్యక్రమాలు చేసి ఉన్నారని, వాటికి కూడ డబ్బులు ఇవ్వలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆశావర్కర్లు 108 రోజులపాటు సమ్మె చేశారని, అప్పుడు పట్టించుకోకుండా కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఇప్పుడు సంఘీబావం తెలపడం హాస్యాస్పదంగా ఉందని, ఆశావర్కర్ల గురించి మాట్లాడే అర్హత బీ ఆర్ స్ కు లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం 18000/ ఇవ్వాలని, పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి

రామన్నపేట, డిసెంబర్ 11 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల విద్యార్థులకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని ధర్మ సమాజ పార్టీ న కరేకల్ నియోజకవర్గం ఇన్చార్జ్ యాతాకుల వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు ఆదేశానుసారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం ఉపాధి ఒక ఎకరం భూమి నాలుగడు రైలు కల్పించాలని అలాగే కార్పొరేట్ స్థాయిలో పేద వర్గాలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కోటి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రభుత్వమే కల్పించాలని రాష్ట్రంలో ఉన్న లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వం పేద ప్రజలకు ఒక ఎకరం చొప్పున సాగునీటితో కూడిన భూమిని కేటాయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల తెలంగాణ ఫోరం మండల అధ్యక్షులు పూల శంకర్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే చాంద్ ఆర్.టి.ఐ రక్షక్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ అశోక్ మేడి మల్లేష్ కూరెళ్ళ నరసింహ నకిరేకంటి స్వామి నగరికంటి నరేందర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు




## ఎల్ వో సి చెక్కుల ద్వారా అనారోగ్య బాధితులకు ఎంతో మేలు జరుగుతుంది


వలిగొండ డిసెంబర్ 11 (ప్రభాతవార్త :

ఎల్ఓసి చెక్కుల ద్వారా అనారోగ్య బాధ్యతలకు ఎంతో మేలు జరుగుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్లరేపల్లి గ్రామానికి చెందిన కందుల కృష్ణమూర్తి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో సర్జరీ నిమిత్తం దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల



ఎల్ ఓ సి చెక్కును బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో బాధిత కుటుంబ సభ్యుడు కందుల జంగయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ చేదోడు వాదోడుగా నిలుస్తూ బీద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాద. లావణ్య శంకర్ గౌడ్, ఉక్కుర్తి. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## మండల స్థాయి సీఎం కప్పు క్రీడ పోటీలు ప్రారంభం

అడ్డగూడూరు, డిసెంబర్ 11 (ప్రభాత వార్త:

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం మండల స్థాయి



సీఎం కప్పు క్రీడ పోటీలను ఎంపీడీవో శంకరయ్య, ఎమ్మార్వో శేషగిరిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు . మండల స్థాయిలో గెలుపొందిన యువతి, యువకులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పర్యావరణ పరిరక్షించుకోకుంటే మానవ మనుగడ కష్టం.

మోత్కూర్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షించుకోకుంటే ప్రపంచంలోనే మానవ మనుగడ కొనసాగదని పొల్యూషన్ బోర్డు మెంబర్ సత్తయ్య అన్నారు మంగళవారం పాలడుగు ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారుప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను, గాలి,నీరు, భూమి కాలుష్యాన్ని గల



కారణాలనుసవివరంగా విశదపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి గారు ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్ డిసెంబర్ 11, (ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన మంద పెద్ద యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, బంటు నర్సింహ్మా, పిట్టల శ్రీనివాస్, ఎర్రోళ్ల వెంకటేష్ గుండె గల్ల వేణు తదితరులు ఉన్నారు.



# పల్లెల సమగ్ర సర్వేతో ముఖాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్





చిల్లాపురం(మిర్యాలగూడ), డిసెంబర్ 11 ప్రభాతవార్త

దేశ అభివృద్ధిలో పల్లెలు కీలకమని గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పల్లెల సమగ్ర సర్వేతో ముఖాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలోనిర్మిస్తున్న సిసి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అకాంక్షల మేరకుఏర్పడిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లోఇచ్చిన 6 గ్యారంటీల అమలుతో పాటు అన్ని హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకు ప్రజలందరూ సహక రించాలన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, రాష్ట్రంలోనే మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అదర్శవంతంగా సాగు తాగునీటి రంగాలతో పాటు గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకకార్యాచరణ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, గుండు నరేందర్,మాజీ ఎంపిపి షేక్ జిందా, సారెడ్డి శంకర్‌రెడ్డి, రామాలయ చైర్మన్ కమిటిచైర్మన్ సాతూనూరి వెంకటేశ్వర్లు, సజ్జల నర్సింహ్మారెడ్డి, అనుముల శ్రీను, చిన్న వెంకటేశ్వర్లు, అనుముల సతీష్, మల్లికంటి రెయిన్‌బాబు, కంచనపల్లి శ్రీనివాస్, మల్లికంటి అంజయ్య,బొడ్డుపల్లి లక్ష్మినారాయణ, డిఈ వెంకటేశ్వర్‌రావు, పిఆర్ ఎఇ వరలక్ష్మి పాల్గొన్నారు.

# కృత్యాధార బోధన ద్వారానే సత్ఫలితాలు

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసన స్థాయిలను బట్టి విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృత్యాధార బోధనే మేలని దానితోనే సత్ఫలితాలు వస్తాయని అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్ రామచంద్రయ్య అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని, ఆంగ్లమాధ్యమంలోనే బోధన సాగిస్తూ పాఠశాల పరిసరాల పరిశుభ్రతతో పాటు సురక్షితమైన భద్రతా చర్యలు పాటించాలన్నారు. అనంతరం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథక నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకుండా సుచి, శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలతో కూడిన ప్రభుత్వ మెనూ ని పాటించాలన్నారు. తహసిల్దార్ గాజుల ప్రమీల మాట్లాడు తూ మధ్యాహ్న భోజన నిర్వహణకు పాఠశాలలకు నాణ్యమైన బియ్య నందిస్తామని, వాటితో పౌష్టికాహారం అందించాలన్నారు. ఎంఈఓ రమావ త్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, గుణాత్మక విద్యనందించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులపై వ్యక్తిగత ప్రత్యేకమైనదృష్టి సారించి లక్ష్యాలను చేరుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్, ఉమ్మడి సైదిరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్, వరమ్మ, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, మధు రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

త్రిపురారం ప్రభాతవార్త.

మండల కేంద్రంలో బుధవారం డాక్టర్ రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి గణిత పరీక్షల్లో పలు జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పై భయం, అపోహలు వీ డాలని, అర్థవంతమైన సులభమైన బోధన పద్ధతులతో ఉపాధ్యాయులు బోధించే గణిత మెలుకులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ప్రతిభ కనపరిచిన విద్యార్థి విద్యార్థులను అభినందించి జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, చల్లా రవికుమార్ యాదవ్, నరసింహస్వామి, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి,సైదులు, తెలంగాణ మ్యాస్ ఫోరం ఉపాధ్యాయులు తదితరులున్నారు

# ఏపీజీవీబీ ఇకనుండి టీ జి బి పేరుతో సేవలను అందించనుంది

:మాడుగులపల్లి,డిసెంబర్ 11 ప్రభాత వార్త :

మాడుగులపల్లి మండలంలోని, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పేరుతో సేవలనందిస్తున్న, ఏపీజీవీబీ, ఇక మీదట (టీ జి బి)తెలంగాణ గ్రామీణ బ్యాంకు,లో విలీనం చేయబడినది, కావున ఇక నుండి తెలంగాణ వ్యాప్తంగా తమ కార్యకలాపాలను (టీ జి బి) పేరుతో సేవలను అందించ నున్నట్లు, ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా 28 డిసెంబర్ 2024 నుండి 31డిసెంబర్ 2024 వరకు అన్ని శాఖలలో, బ్యాంకింగ్ సేవలలో, ఆన్ లైన్ సేవలలో, మొబైల్ బ్యాంకింగ్, యు పి ఐ, ఏ టీ ఎమ్ ఖాతాదారులు మొదలగునవి అందుబాటులో ఉండక పోవచ్చాని, అట్టి అసౌకర్యాన్ని ఖాతాదారులకు తెలియచేస్తూ అత్యవసర మైన లావాదేవిల కై, డిసెంబర్ 27 తారీఖు లోపు పూర్తి చేసుకోవాలని, ఆగామోత్కూర్ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ దేవా నాయక్ ఖాతాదారులకు తెలియచేశారు.




# విద్యార్థులు నిర్దేశిత లక్ష్యలపై దృష్టి సారించాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రతి మనిషికి విద్యార్థి దశ కీలకమని, ఆ సమయంలోనే నిర్దేశిత లక్షయాలను ఎంచుకొని వాటికి అనుగుణంగా విద్యాభ్యాసన కొనసాగించి మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని షీ టీం ఏఎస్ఐలు నందిపాటి ప్రభాకర్ షరీఫ్ లు అన్నారు. జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని చెన్నై పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో షీ టీం విధులు,బాధ్యతలతో పాటు విద్యార్థినిల, మహిళల భద్రతపైచేపట్టే కార్యక్రమాలపై ర్యాలీ నిర్వహించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశిత లక్షయాలు ఎంచుకొని ఇష్టంతో, కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు వాటి వల్ల కలిగే లాభనష్టాలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థి నెలలు మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరించిన వారిని బనాయించిన, ఆట పట్టించిన లైంగిక వేధింపులకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవ న్నారు. అలాంటి వారిపై అప్రమత్తంగా ఉంటూ, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారము ం టే తమకు తెలియజేస్తే గోప్యత పాటిస్తామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు 100 కాల్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పులిపాటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మీ మాలోతు దశరథ నాయక్, ఝాన్సీ తదితరులున్నారు.




# మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## -మిర్యాలగూడ సిఐ నాగార్జున

మిర్యాలగూడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



జాతీయ న్యాయ సేవాభాగం అధ్వ ర్యంలో ఈనెల 14న నిర్వ హిస్తున్న జాతీయ మెగా లోక్ అద ాలత్‌ను సద్వినియోగం చేస ుకోవా లనిమి ర్యాలగూడ రెండవ పట్టణ సిఐ నాగార్జున తెలిపారు. బుధవారం స్థాని కంగా అయన విలేకర్లతో మాట ్లాడుతూ వివిధ కేసుల్లోరాజీపడాల్సిన రాజీ కేసుల్లో కక్షిదారులు కేసులను సులభంగా పరిష్కరించుకొని డబ్బు సమయం అదా చేసుకోవచ్చునన్నారు. అవగాహన లేని, తొందరపాటుతో చేసిన చిన్న చిన్న నేరాలతో పాటురాజీ పడేందుకు వీలున్న అన్ని కేసులను ఈ మెగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే వీలుందన్నారు. దీనిపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# క్రీడా నైపుణ్యాల పెంపే సీఎం కప్ లక్ష్యం

. త్రిపురారం. ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని విద్యాం ్థలలో దాగి ఉన్న క్రీడా నైపు ణ్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు దోహద పడతాయని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రమావత్ రవి నాయక్ ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాలలో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలు గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొన్న వారిలో బాలికలు 6, బాలురు 6 జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా రవి కుమార్ యాదవ్,ఉమ్మడి సైదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్లుఏడుకొండలు అంజయ్య,పిఈటిలు కరుణాకర్ రెడ్డి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత కార్యక్రమాలకు లొంగ కుండా రైతులు జాగ్రత్తగా ఉండాలి

మాడుగులపల్లి డిసెంబర్ 11 ప్రభాత వార్త

: స్వదేశి చారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థ తో, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పేరుతో, నఖిలీ సంతకాలతో లేఖలు జారీ చేస్తుందని, కిసాన్ క్యాంటిన్ పేరుతో 40శాతం సబ్సిడీ తో, వస్తువులు వస్తువులు ఇప్పిస్తామని మోసం చేస్తున్నట్లు, దీనిపై కేసు కూడా నమోదు చేసినట్లు, ఇలాంటి మీకు కూడా వచ్చినట్లయితే తక్షణమే మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి వాస్తవాలు తెలుసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి శివరామ్ రైతులకు తెలిపారు.



# శ్రీ శక్తి ఉపాధి యోజన ద్వారా మహిళలు ఆర్థికంగా రాణించాలి

తుంగతుర్తి డిసెంబర్ 11

శ్రీ శక్తి ఉపాధి యోజన పథకం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన గుండగాని జమున కు శ్రీ శక్తి ఉపాధి యోజన పథకం ద్వారా మూడు లక్షలు మంజూరు అయ్యాయి ఈ మేరకు పౌల్ట్రీ ఫామ్ కు ముగ్గు పోసి ప్రారంభించి మాట్లాడారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కొత్త కొత్త పథకాలను అమలు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తోంది అని అన్నారు తమ ఇంటి వద్దే స్వయం ఉపాధి ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం పొందేలా పౌల్ట్రీ కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది అని అన్నారు. త్వరలో ఈ పథకాన్ని ఎంపిక చేసిన ప్రతి మండలంలోని వంద మంది డ్వాక్రా మహిళా సంఘాలకు, ఆయా సభ్యులకు అమలు చేయనుంది అని అన్నారు బహిరంగ మార్కెట్లో కోళ్ల పెంపకానికి, కోడి మాంసానికి ఎంతో డిమాండ్ ఉందని నాటు కోళ్లకు మార్కెట్లో ఎక్కువ డిమాండ్‌తో పాటు ఎక్కువ ధర కూడా ఉండడంతో మహిళలకు ఈ పథకం ద్వారా ఇంటి నుంచే ప్రతి నెలా వేల రూపాయలు సంపాదించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



గ్రామీణాభివృద్ధి శాఖ తమ జిల్లాల నెట్ వర్క్ ద్వారా ఈ పథకాన్ని కార్యరూపంలోకి తీసుకువస్తోంది. కోళ్ల పెంపకాన్ని మహిళలు చాలా సులభంగా చేయగలుగుతారని, తద్వారా వారి నెలవారీ ఆదాయం గణనీయంగా పెరిగి ఆయా కుటుంబాల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది అని అన్నారు ఆసక్తిఉన్న మహిళలకు ఎన్ని కావాలంటే అన్ని కోడిపిల్లలు కొనుగోలు చేసుకుని పెంచుకునే సదుపాయాన్ని ఈ పథకం ద్వారా అందుతోంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణయ్య, ఎపియం రాంబాబు , సీసీ యాదగిరి ,సిఏఫ్ నరద, సిఏఫ్ నర్సింగ్ ఈసీ బిక్షం టిఎ దుర్గయ్య , టిఎ, శ్రీను ,ఏఫ్ఎ పద్మ ,కార్యదర్శి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## నియోజకవర్గస్థాయిలో నేడే తుంగతుర్తిలో బిజెపి బహిరంగ సభ

.తుంగతుర్తి డిసెంబర్ 11

మండల కేంద్రంలో నేడే నియోజకవర్గస్థాయి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సంవత్సరకాలం పూర్తయిన వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ముఖ్యంగా 6 గ్యారంటీ లంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి వాటిని నెరవేర్చక పాలన గాడి తప్పిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసినందుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సభకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు. జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి తో పాటు మరికొందరు నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కావున బిజెపి పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మోతె.. డిసెంబర్ 11, ప్రభాతవార్త.



.పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసిల్దార్ సంఘమిత్ర అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిరికొండ, లాల్ తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సురక్షితమైన నీరు ను అందించాలన్నారు .ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దు సాలయ్య, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

## అక్రమంగా బియ్యం రవాణా పై నిఘా

ప్రభాతవార్త, సూర్యాపేట



జిల్లాల సందర్శనలో భాగంగా మల్టీజోన్॥ ఐజి, శ్రీ సత్యనారాయణ బుధవారంసూర్యాపేట జిల్లాకు రావడం జరిగింది. ముందుగా కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఇంచార్జీ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, దీఎశి లు రవి, శ్రీధర్ రెడ్డి లతో కలిసి సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగినది. పిడిఎస్ బియ్యం, ఇసుక, గుట్కా, గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఐజి గారు ఆదేశించారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా కృతనిశ్చయంతో ఉన్నదని వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని, సిబ్బంది సమన్వయంతో టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలను నిరోధించడానికి పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు. సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నాము అని తెలిపినారు. ప్రభుత్వ పంపిణీ బియ్యమును అక్రమ వ్యాపారం చేయడం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా వ్యాపారం, గంజాయి రవాణా వినియోగం, జూదం లాంటి వి సమాజానికి హానికలిగించేవి అని వీటి నివారణకు పని చేస్తున్నాము అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో అలవాటుగా నేరాలకు పాల్పడ్డ నరసింహారావు, జగదీష్ అనే వారిపై పి డి యాక్ట్ నమోదు చేశాం అన్నారు. బియ్యం అక్రమ రవాణాతో అనుమానం ఉన్న 6 గురు వ్యక్తులను తీసుకొచ్చి ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నాము అన్నారు. ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తున్నాము అన్నారు. అక్రమ రవాణాకు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయి అన్నారు. గంజాయి రవాణా, వినియోగం, అమ్మకం చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాము, కౌన్సెలింగ్ ఇస్తున్నాము అని తెలిపినారు. సన్న వరి కి ప్రభుత్వం బోనస్ ఇస్తున్న సందర్భంగా వరిధాన్యం కు సంభందించి ఇతర సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ మన రాష్ట్రం లోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చేస్తున్నాము అన్నారు. ఈ సమావేశం నందు నల్గొండ జిల్లా ఎస్పీ ఇంచార్జీ సూర్యాపేట ఎస్పీ శ్రీ. శరత్ చంద్ర పవార్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, దీఎశి లు రవి శ్రీధర్ రెడ్డి, డి లు, శీ లు ఉన్నారు.గ్రూప్ ॥ పరీక్షకు పటిష్ట బందోబస్తు.ఈనెల 15వ, 16వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్2 పరీక్షకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సత్యనారాయణ ఇంచార్జ్ ఎస్పి శరత్చంద్ర పవర్ ఐపిఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు హాజరయ్యారు. జిల్లాలో సూర్యాపేట పట్టణంలో 30 పరీక్షా కేంద్రాలు, కోదాడ పట్టణంలో 19 పరీక్షా కేంద్రాలు ఉన్నాయని తెలిపినారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబుని అరెస్ట్ చేయాలి

### తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన జర్నలిస్టుల

. తుంగతుర్తి డిసెంబర్ 11 ప్రభాతవార్త



సేకరణ నిమిత్తం సినీ నటుడు మోహన్ బాబు ఇంటికి వెళ్లిన జర్నలిస్టు మిత్రులను దుర్భాషలాడుతూ టీవీ9 రంజిత్ పై భౌతిక దాడి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ బుధవారం స్థానిక తాసిల్దార్ దయానంద్ కు జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టు మిత్రుల పై దాడికి పాల్పడడం హేయ మైన చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు శంకరమంచి రవీందర్ శర్మ. పూసపల్లి యాదగిరి. తాళ్ల పెళ్లి సోమన్న. వడ్డకొండ శ్రీనివాస్. ఎండి .నసీరుద్దీన్. రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పోషకాహారాన్ని అందించాలి

### అనిత రామచంద్రన్

ప్రభాతవార్త, సూర్యాపేట



తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలసి బుధవా రంసమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి కేంద్రాలు, సఖి కేంద్రాలు, బాలల పరిరక్షణ కేంద్రాలు, వాటి యొక్క పనితీరు నిర్వహణ శాఖ పరమైన అంశాల గురించి చర్చించారు. బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సూర్యాపేట భగత్ సింగ్ నగర్ అంగన్వాడి కేంద్రం ను సందర్శించారు. 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక ఆహారాన్ని, బాలామృతాన్ని సక్రమంగా అందించాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని తెలిపారు. ప్రతిరోజు హాజరు రిజిస్టర్ లో వ్రాయలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు సఖి కేంద్రాలు వాటిలో అమలుపరిచే కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఒ, మహిళ శక్తి డిస్టిక్ కో ఆర్డినేటర్, జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు,మరియు అర్బన్ డిసిపిఒ శ్రీమతి సుబ్బలక్ష్మి, శ్రీజ, వాణి శ్రీ, వెంకటలక్ష్మి, పారిజాత, డిసిపిఒ రవికుమార్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు

## వార్త కథనానికి స్పందన

మోతె..డిసెంబరు10 ప్రభాతవార్త.



.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఇసుకను రవాణా చేస్తున్నారని మంగళవారం పాలేరు వాగు లో ఇసుక తోడేళ్లుఅనే శీర్షికతో ..వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి తహసిల్దార్ సంఘమిత్ర, పోలీస్ సిబ్బంది స్పందించారు. బుధవారం మండల పరిధిలోని ఉర్లుగొండ నరసింహాపురం మధ్యనున్న వంతెన ఇరువైపుల దారులకు వాహనాలు వెళ్లకుండా జెసిబి సహాయంతో గోతులు తవ్వించారు.పాలేరు వాగు సమీప గ్రామాలలో వాగు లోకి వెళ్లే దారులన్నింటినీ గాతులు తవ్వించి మూసి వేయిస్తామని తహసిల్దార్ సంఘమిత్ర తెలిపారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వెంకన్నను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నాగారం డిసెంబర్ 11ప్రభాతవార్త

ఇటీవలే నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నాగారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము నరేష్ యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శిగా ఎన్నికైన కన్నెబోయిన లింగమల్లు లు బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

*రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త*

ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి రాజాపేట కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను టిఆర్ఎస్ మండల పార్టీ ఖండించారు. బుధవారం వారు రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు తపాస్ పల్లి ద్వారా రాజపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తపాస్సు పల్లి నుండి ఒక బొందుగులకు తప్ప రాజపేటలో ఏ గ్రామానికి నీళ్లు వచ్చే అవకాశం లేదని గంధ మల్ల కు పై భాగంలో ఉన్న గ్రామాలకు నీళ్లు రావడం కష్టమవుతుందని సర్వే చేపిస్తే సల్వాపూర్ దగ్గర 24 మీటర్ల ఎత్తు నీళ్లు ఎత్తిపోయాలని అది కష్టమైన పని అని గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో సర్వే చేపించారని వివరించారు. ప్యాకేజ్ 15 మెయిన్ కెనాల్ కు ఒక ఓటి పెట్టించి తద్వారా 19 కిలో మీటర్ల మేర డిస్ట్రిబ్యూటర్ కెనాల్ తవ్వించి కొండేరు చెరువు నుండి కుర్రారం చెరువు వరకు నీటిపారుదల చేయించి 12 కోట్ల 45 లక్షల రూ పాయల నిధులను మంజూరు చేయించడం జరి గిం దన్నారు. సంవత్సరం గడుస్తున్న మిగిలిన కాల్వను పూర్తి చేయలేని అసమర్ధ కాంగ్రె స్ పార్టీ ప్రగల్భాలు పల కడం విడ్డూరంగా ఉంద న్నారు . 2017 లోనే దేవాదుల నుండి త పస్పెల్లి ద్వారా బొందుగుల చెరువును ఏడుసార్లు నింపిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ధన్నారు. కొత్తగా బొందుగులకు తపస్పల్లి ద్వారా నీరు విడుదల చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ బొందుగుల గ్రామంలో ఉన్న గ్రామ



ప్రజలను వాస్తవాలు ఏంటో తెలుసుకోవాలన్నారు . కాలువల కోసం తన సొంత డబ్బులు దాదాపు 50 లక్షల రూపాయలను ఖర్చు చేశామని చెప్తున్నా ఆలేరు శాసనసభ్యులు ఎక్కడ ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని మండల పార్టీ డిమాండ్ చేసింది. సంవత్సరంలో 350 కోట్లు ఖర్చు పెట్టానని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ రాజపేట మండలంలో ఎంత ఖర్చు పెట్టారో తెలియజేయాలని డిమాండ్ చేసారు. ఆలేరును 10 సంవత్సరాల కాలం పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని మరొకసారి విమర్శిస్తే గ్రామాల్లోని టిఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ ఎంపీపీ గోపగని యాదగిరి గౌడ్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మండల టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము పాండు మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ భోగ హరినాథ్ మాజీ సర్పంచులు బూరుగు నర్సిరెడ్డి రామిరెడ్డి జూకంటి బాలస్వామి గుర్రం సిద్ధిరాములు కలకుంట్ల కొమరయ్య యువజన నాయకులు వరిమడ్ల బాలకృష్ణ పిట్టల వెంకటేశం తండా వెంకటేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

*ఆలేరు డిసెంబర్ 11 ప్రభాతవార్త*



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్లు ఐలయ్య పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షుడు ఎంఏ ఇజాజ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ కుళ్ళ నరసింహులు అన్నారు బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించారని అని అన్నారు గత వారం రోజుల నుండి బహుదూర్ పేటలో విషయంలో నిజా నిజాలు తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసిబి చైర్మన్ మాట్లాడాలని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఐలయ్య పై ఎలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలం వెంకట స్వామి, మాజి ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్,బీదని భాస్కర్, ఎగ్గిడి రవి,బంద్రు జహంగీర్, కుళ్ళ సిద్దులు, వట్టిపల్లి సిద్దిరాజు, లక్ష్మణ్, వినయ్, పర్శి నరేష్, అందె అఖిల్, పర్రె రమేష్,జెట్టా సిద్దులు, శ్రీధర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

*ఆలేరు డిసెంబర్ 11 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల పోటీలను మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి శారీరక వికాసానికి దోహదపడతాయని అన్నారు ఆలేరు మండల క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచి పేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్జీవో లక్ష్మి మున్సిపల్ కమిషనర్ లక్ష్మి, తహసీల్దార్ అంజి రెడ్డి, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, ఎస్ ఐ రజినీకార్, ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య, గడసంతల మధుసూదన్, జోసఫ్ మున్సిపల్ మేనేజర్ శారదా, యాదగిరి, బాలుపాల్గొన్నారు.

## గోపాలపురం లో తాగు నీటికి తండ్లాట

*హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్11, ప్రభాతవార్త:*

మండలం లోని గోపాలపురం లో మంచినీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. బుధవారం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని పలు వార్డులలో గత పది రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని చెప్పారు . అదికారులకు ఫిర్యాదు చేసినా నీటి సరఫరాను పునరుద్ధరించడంలో అలసత్వం వహిస్తున్నారనీ ఆరోపించారు. స్థానిక అధికారుల పనితీరును పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . నీటి సరఫరా లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు కాల్వ శ్రీనివాసరావు, పొదిలి ఏడుకొండలు, మన్నూరి కాశయ్య, పొదిల వెంకటేశ్వర్లు, గరిడేపల్లి రామారావు, కాల్వ రమేష్, షేక్ రఫీ, శోభ తదితరులు డిమాండ్ చేశారు.

## కేసిఆర్‌ను విమర్శించే నైతిక హక్కు బీర్ల అయిలయ్యకు లేదు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



తెలంగాణ ఉధ్యమంలో ఏనాడు పాల్గొనని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉధ్యమించిన కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మండిపడ్డారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై మాట్లాడే ముందు ఆలోచించాలని, 2001 నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఏనాడు తెలంగాణ కోసం ఉధ్యమంలో పాల్గొనని బీర్ల ఐలయ్య ఉధ్యమకారులైన కేసీఆర్, కేటీఆర్, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తు ఊరుకోమన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని బొందుగులకు గొంగిడి సునిత ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే కొన్నె చెరువులో నుంచి తప్పాసుపల్లి నీళ్ళు తీసుకువచ్చిందన్నారు. ఇప్పుడేదే తామే నీళ్ళను తీసుకువస్తున్నామని బీర్ల ఐలయ్య అసత్య ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుండా ఆలేరుకు నీళ్ళు వచ్చాయా అని ప్రశ్నించారు. బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు సైతం గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై మరో సారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లోనే బుద్ది చెబుతామన్నారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్‌గౌడ్, కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, కొన్యాల నర్సింహారెడ్డి, దండబోయిన వీరేశం, గ్యాదపాక క్రాంతి, ఎస్‌కే దావూద్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శారాజీ రాజేష్, నాయకులు నజీర్, చిరంజీవి తదితరులున్నారు.




## ఘనంగా వరల్డ్ టాయిలెట్స్ డే కాంపెయిన్

*తుర్కపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



వరల్డ్ టాయిలెట్స్ డే కాంపెయిన్, హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ లో వ్యక్తిగత మరుగుదొడ్డిని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న కుటుంబాలను అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ టాయిలెట్స్ డే ను ఉద్దేశించి గ్రామాల్లో ప్రజలందరూ కూడా తమ యొక్క మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త ,పొడి చెత్తను వేరువేరుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని, ప్రతి ఇంటి బయట ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని అన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా భవిష్యత్తు తరాలకు నిరంధించిన వారం అవుతామని అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కూడా మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొనుటకు వీధుల్లో ఎక్కడ కూడా చెత్త, నీరు నిలువ ఉండకుండా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లింగంపల్లి నరసయ్య ,పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మాంటిస్సోరి స్కూలులో ఘనంగా గీతా జయంతి కార్యక్రమం

*రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో బుధవారం గీతా జయంతి కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ దశరథ కౌసల్య దంపతుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఇప్పకాయల లలితాదేవి, ఉపాధ్యాయ బృందమీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా భగవద్గీత ముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు.మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్ దశరథ మాట్లాడుతూ నేటి సమాజంలో జరిగే పరిణామాలను గుర్తించి పిల్లలు తల్లిదండ్రులను పెద్దలను ఏ విధంగా గౌరవించి ఉపాధ్యాయులకు ఏ విధంగా ప్రత్యేక గుర్తింపు తేవాలో చెప్పారు. పిల్లల లక్ష్యసాధనకు గీత సారాంశం ఎంతో దోహద పడుతుందన్నారు. గీత శ్లోకాలు, సారాంశం నటించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లలితాదేవి, సిద్ధులు, నగేష్, విజయలక్ష్మి, బిబిన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అతిధి ఉప్పల రమేష్ కు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

## భువనగిరి శైవ క్షేత్ర వనితశక్తి మహిళా బృందం ప్రత్యేక పూజలు

*రాజాపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త.*

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భువనగిరికి చెందిన శైవ క్షేత్ర వనిత శక్తి మహిళా బృందం బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి వడిబియ్యం సమర్పించి, గీతా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. సామూహికంగా లలిత సహస్రనామార్చనలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మహిళా బృందానికి వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఫొటోలను యాప్‌లో శ్రద్ధగా అప్‌లోడ్ చేయాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

*మేళ్లచెరువు డిసెంబర్ 11 ప్రభాతవార్త*

మండలంలోని 14 గ్రామ పంచాయితీలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌లో దరఖాస్తుదారుల వివరాల నమోదుకు ప్రణాళిక సర్వే కార్యక్రమాలనుబుధవారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ అనేక గ్రామాల్లో, అనేక ఇండ్లలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎ ంపిడివో మాట్లాడుతూ దరఖాస్తుదారుల ఇండ్లలో ఇంటి ఫొటోలను, ఇండ్ల నిర్మాణం చేసే స్థలం ఫొటోలను, కుటుంబ వివరాలను చాలా శ్రద్ధతో అప్‌లోడ్ చేయా లని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఇండ్లలో కార్యదర్శులు తీస్తున్న ఫొటోలను, ఇంట్లో వివాహాలు జరిగిన కుమారుల కుటుంబాల ఎన్ని ఉన్నాయని, ప్రభుత్వ పథకాలను గతంలో పొందిన వివరాలను, బిపిఎల్ లేక ఏపిఎల్ అనే వివరాలను, స్థల డాక్యుమెంట్ వివరాలను, దరఖాస్తుదారుడు గ్రామంలో ఎన్ని సంవ త్సరాల నుంచి నివాసం ఉంటున్న విషయాలను, భూమిలేని వ్యవసాయ కూలీల లేక



భూములు ఉన్న కుటుంబాల విషయాన్ని, కుటుంబ సభ్యుల వివరాలను కా ర్యదర్శులు నమోదు చేసు ్తంటే ఎంపిడివో శ్రద్ధగా పరిశీలించి పలు రకాల సూచనలను కార్యదర్శులకు ఇచ్చారు. నిరుపేదలకు సొంతిల్లు సాకారంలో ఇందిరమ్మ ఇం డ్ల పథకం యాప్ గురించి కార్యదర్శులకు అనేక వివరాలను తెలియజేశారు. ఈ సర్వే కార్యక్రమాల్లో అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, సురేష్, నాగేంద్రబాబు, ఉపేందర్, సునిత, రషీదు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ ్బంది పాల్గొన్నారు.

# కుల గణన ప్రాతిపదికన  స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు**

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 6 వ తేదీ నుంచి నిర్వహించిన  కులగణన ఆధారంగా  రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించి  స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యా నించారు.బుధవారం ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ  1931వ సంవత్స రంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని, అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెల్లదీశారని విమర్శించారు. బీసీ సంఘాలు దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం వల్ల  ఎట్టకేలకు  దిగివచ్చిన ప్రభుత్వాలు  ఇటీవల కాలంలో బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో బీసీ కుల గణన చేపట్టారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి కుల గణన చేయడంహర్షణీయం అని ఆయన అన్నారు అదే మాదిరిగా కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్స రంలో జరగనున్న జనగణలలో కుల గణన విధిగా చేపట్టాలని, కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల  జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లి జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకర ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జనాభా లెక్కల సేకరణతో పాటు కుల గణన  చేపట్టాలని కోరారు. కేంద్ర రాష్ట్ర  ప్రభుత్వాలు ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు లలో కూడా బీసీలకు 50  రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన  కోరారు.

# జిల్లాలో 486 గ్రామాలలో పశుగణ

**జిల్లా పశువైద్యాధికారి డి శ్రీనివాసరావు**

*నేరేడుచర్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లాలోని 486 గ్రామాల్లో పశుగణన చేపట్టినట్లు జిల్లా పశువైద్యాధికారి డి శ్రీనివాసరావు తెలిపారు, ఆయన బుధవారం నేరేడుచర్ల ,పెంచికల్ దిన్న పశువైద్యశాలలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పశుగణ కోసం జిల్లా వ్యాప్తంగా 138 మంది ఎన్యుమనేటర్లు, 39 మంది సూపర్ వైజర్ లను నియమించి ఒక్కొక్క సూపర్ వైజర్ కు ఒక ఐడి నెంబర్ ను కేటాయించినట్లు తెలిపారు, ఇప్పటికే 157 గ్రామాల్లో పశుగణన చురుకుగా సాగుతుందని 6గ్రామాల్లో పశుగణన పూర్తయినట్లు పేర్కొన్నారు,2025 ఫిబ్రవరి 28 వరకు జిల్లాలో పశుగణన పూర్తి చేయనున్నట్లు తెలిపారు, ఇప్పటివరకు జిల్లాలో 95165 తెల్ల పశువులు, 2.89 లక్షల గేదలు, 7.79 లక్షల గొర్రెలు, 1.40 లక్షల మేకలు 2630 పందులు ఉన్నట్లు తెలిపారు, పశుగణన తర్వాత ఈ సంఖ్య తగ్గే అవకాశం ఉందన్నారు, ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా గొర్రెలు మేకలకు చీడపారుడువ్యాధి నివారణ టీకాలు48 బృందాలతో వేస్తున్నట్లు, ఆ జిల్లా వ్యాప్తంగా 6.80 లక్షల జీవాలకు ఇప్పటికే 3.80 లక్షల జీవాలకు టీకాలు వేసినట్లు వివరించారు, వేసిన ప్రతి టీకా కృత్రిమ గర్భధారణ టీకాలు ఆన్



లైన్ ద్వారా భారత్ పశుదన్ యాప్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు, జిల్లాలో 41 పశు వైద్యాధికారులకు గానుచింతలపాలెం మండలం దొండపాడు, తుంగతుర్తి మండలం వెంపటి పశువైద్యశాలలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు, జిల్లాలో 85 పారా వెటర్నరీ పోస్టుల గాను 35 మంది మాత్రమే ఉన్నారని 50 పారా వెటర్నరీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు, అత్యధికంగా అటెండర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు, నేరేడుచర్ల పెంచికల్ దిన పశువైద్యశాలలో ఇప్పటివరకు గొర్రెలకు మేకలకు కుక్కలకు పశువులకు వేసిన టీకాల రికార్డులన్నీ పరిశీలించినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పశు వైద్య సహాయ సంచాలకులు సత్యనారాయణ, సూర్యాపేట సహాయ సంచాలకులు వెంకన్న, పెంచికల్ దిన్న పశు వైద్యాధికారి జె నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బాలికల ఉన్నత పాఠశాలలో  భారతీయ భాషోత్సవం ఉత్సవాలు

*హుజూర్ నగర్ నగర్ టౌన్,  డిసెంబర్ 11, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో “భారతీయభాషోత్స వం  కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవి ఖిసుబ్రహ్మణ్య భారతిఖి  జన్మదినం సందర్భంగా బు ధవారం  ఖిభాష ద్వారా ఐక్యతఖిను విద్యార్థుల చేత నిర్వ హించారు. అందులో భాగంగా పాఠశాల లో వివిధ పండుగలు, వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థినులు చక్కగా వివరించడమే కాకుండా సంస్క ృతి, సంప్రదాయాలలో నిర్వహించే ఆటలు  ఆడి, పాడి వాటిని ప్రదర్శించారు. తెలంగాణ ముఖ్య పండుగలు అయిన  దసరా, దీపావళి, సంక్రాంతి ,ఉగాది పండు గలను గురించి విద్యార్థినిలు చక్కగా వారి మాటల్లో కావు నేర్చుకున్న విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .శైలజ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## ఉత్సాహభరితంగా సిఎం కప్ ఆటల పోటీలు

*మేళ్లచెరువు డిసెంబర్ 11 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సిఎం కప్ క్రీడా పోటీలు ఉత్సా హభరితంగా కొనసాగాయి. అథ్లెటిక్ ్స, బాక్సి ంగ్, బాస్కెట్‌బాల్, హ్యా ండ్ బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చదరం గం, బేస్‌బాల్, నెట్‌బాల్, సైక్లింగ్‌తోపాటు పలు క్రీడల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సా హంగా ఆటలు ఆడారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ కమిటిల సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు డిసెంబర్ 11 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగే శ్వరసా ్వమివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసి యున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేస ి యున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా శ్రీగణపతి స్వామివారికి సహ్ర సనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

*నేరేడుచర్ల డిసెంబర్ 11 ప్రభాతవార్త*



ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నేరేడుచర్ల మండల సిఐటియు కన్వీనర్ నీల రామ్మూర్తి కోరారు, ఆయన బుధవారం నేరేడుచర్ల లో మాట్లాడుతూ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి  ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం 18000 వేతనం ఇవ్వాలని, లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, డివిఎం ఆఫీస్ ముందు ధర్నా చేసి ఆఫీసులో మెమోరాండం ఇచ్చి వస్తామనిచెప్పిన పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకొని మహిళలపై లాఠీచార్జి చేసి గాయపరచడం. అ ప్రజాస్వామికమన్నారు, నిరంతరం ప్రజల ఆ రోగ్య ం కొరకు పని చేసే ఆశలకు తమ సమస్యలు చెప్పుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో ఆశా సంఘం అధ్యక్షురాలు తులసి రజిత పావని తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ పదవిని మాలలకు కేటాయించాలి



చౌటుప్పల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని సామాజిక సమీకరణాల్లో బాగంగా మాల సామాజిక వర్గానికి చెందిన తనకు కేటాయించాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు చేపూరి నర్సింహా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యేను హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. ఉమ్మడి జిల్లాలో రెండు ఎమ్మెల్యే స్థానాలు ఎస్సీలకు ఉండగా రెండింటిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించారని, యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్ మూడు మార్కెట్ కమిటీల పదవులను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా అందులో భువనగిరి ఎస్సీకి, వలిగొండ ఎస్టీలకు కేటాయించి ప్రకటించారన్నారు. మిగిలిన చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ పదవిని మాల సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలో 25 వేలకు పైగా జనాబా కలిగిన మాలలకు రాజకీయంగా తమకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. మాలలు ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీని వీడలేదని, నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్నంటే ఉన్నారన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో మాలలకు మార్కెట్ కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వలేదని, ఈ దఫా మాలలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి అందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు నర్సింహా తెలిపారు.




## బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మహారాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్రం నుంచి అండర్-14 కబడ్డీ జట్టులో సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన పి.వైష్ణవి ఎంపిక కాగా చివరి నిమిషంలో ఆమె పేరును తొలగించి నల్లగొండకు చెందిన జి.వైష్ణవి పేరును చేర్చి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను అవమానపర్చారని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి బెజ్జం బాలక్రిష్ణ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి విన్నవించారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 11 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా బుధవారం ఉసర్తి మోహన్‌కృష్ణ-లక్ష్మీ దంపతుల కుమార్తెలు భవిష్య, నేహస్వి, క్రిషిక, తల్లి దండ్రులు సాంబయ్య, వెంకాయమ్మలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల



నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉపాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## మఠంపల్లి ఎస్ఐగా పి బాబు బాధ్యతల స్వీకరణ.

మఠంపల్లిడిసెంబర్11ప్రభాతవార్త.

మఠంపల్లి ఎస్ఐగా పి బాబు బుధవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు నల్గొండ డిటిసి లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్సై పీ బాబును మఠంపల్లి ఎస్సై గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు గతంలో మఠంపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు ఇటీవల సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో నూతన ఎస్ఐ ను నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిబద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అక్రమ వ్యాపారాలను అరికట్టి ప్రజలకు అండగా ఉంటానని ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు



## స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. చౌటుప్పల్ పైలాన్ పార్కు వద్ద వ్యవసాయ మార్కెట్ యార్డు మడిగల్లో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ సెంటర్‌ను వారు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



బోయ దేవేందర్, సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, ఊదరి నర్సింహా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, షాదీఖానా చైర్మన్ కరీం, నాయకులు పెద్దగోని రమేష్‌గౌడ్, బొంగు రాజు, మాదగోని శేఖర్, టి.రవి, ఉపేందర్, సుక్క నర్సింహా, నిర్వాహకుడు గుండెగోని లింగస్వామి తదితరులున్నారు.

## 110 కోట్ల రూపాయలు స్వాహా చేసిన మిల్లర్లు.

### సివిల్ సప్లై అధికారులు కేసు....?

గరిడేపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త :

గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఒక రైస్ మిల్ పై సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసినట్లు సమాచారం. గడ్డిపల్లిలోని ఒక మిల్లు సిఎంఆర్ ధాన్యం విషయంలో పెద్ద ఎత్తున మోసానికి పాల్పడినట్లు అధికారుల దాడుల్లో వెల్లడైనట్లు తెలిసింది. సదరు మిల్లులో 110.39 కోట్ల రూపాయల విలువగల 33 వేల 936 మెట్రిక్ టన్నుల ధాన్యం కు సంబంధించిన బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా వాటిని బయటకు అమ్ముకొని ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు అధికారులు చేసిన తనిఖీల్లో బయటపడినట్లు సమాచారం. ఈనెల 10వ తేదీ రాత్రి సమయంలో గడ్డి పల్లి లోని సదరు మిల్లు పై పౌర సరఫరాల అధికారులు దాడులు చేయగా ప్రభుత్వానికి అందించాల్సిన ధాన్యం లేకపోవడంతో సదరు మిల్లు యజమానులపై కేసు కేసు పెట్టినట్లు తెలిసింది.

## ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేయాలి మాల మహానాడు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని అధికారణ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని, తీర్పును వెంటనే నిలుపుదల చేయాలని మాల మహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యూడీషియల్ ఏకసభ్య విచారణ కమిటీ చైర్మన్ డా॥షమీమ్ అక్తర్ కు బుధవారం కలిసి విన్నవించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ పథకాలపై లబ్దిపొందిన 59 షెడ్యూల్డ్ కులాల వారిగా



ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, తదితర న్యాయబద్ధమైన అంశాలతో కూడిన వినతిపత్రాన్ని షమీమ్ అక్తర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చలిచిమల యాదగిరి, దొడ్డి రాములు, కట్ట శంకరయ్య, మందుగుల బాలక్రిష్ణ, ముచ్చెపోతుల శ్రీనివాస్ తదితరులున్నారు.

# మున్సిపాల్టీల్లో కో ఆప్షన్‌లకు ... నో ఆప్షన్

**- పాలకవర్గాలు పదవీకాలం పూర్తవుతున్నా కో ఆప్షన్ నేతలకు దక్కని అవకాశం**

**- హుజూర్‌నగర్, నేరేడుచర్లలో ఎక్కడా అమలుకాని కో ఆప్షన్ పదవుల ఎంపిక**

**- జనవరి 25న హుజూర్‌నగర్,**

**జనవరి 28న నేరేడుచర్లల ముగుస్తున్న మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం**

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 11 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీల్లో ఎంపిక చేయాల్సిన నామినేటెడ్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పాలకవర్గ పదవీకాలం పూర్త వస్తున్నా వారిని నియమించకపోవడం పట్ల ఈ రెండు మున్సిపాల్టీల పరిధిలో నాయకులు, మేధావులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిస్థితులు కనపడుతున్నాయి. గతంలో ఈ రెండు మున్సిపాల్టీలు గ్రామ పంచాయితీలుగా ఎన్నో సంవత్సరాలు కొనసాగి 2014లో మున్సిపాల్టీలుగా మున్సిపల్ చట్టం ప్రకారం హుజూర్ నగర్‌ను 2014లో, 2018లో నేరేడుచర్లను మున్సిపాల్టీలుగా మారు ్ప చేశారు. ఇలా రెండు మున్సిపాల్టీలు ఏర్పడ్డ తర్వాత హుజూర్‌నగర్‌కు 2014లో మొదటిసారి గా మున్సిపాల్టీలుగా ఎన్నికలు నిర్వహించి పాలకవర్గం ఏర్పడి మొదటిసారి పాలకవర్గం 2019 వరకు కొనసాగింది. తిరిగి రెండవసారి 2019లో మున్సిపల్ ఎన్ని కలు జరగగా నూతనంగా ఏర్పడ్డ నేరేడుచర్లకు, హుజూర్‌నగర్‌కు రెండవసారి పాలక వర్గాలు ఏర్పడ్డాయి. కానీ మున్సిపల్ చట్టం ప్రకారం ఈ రెండు మున్సిపాల్టీల్లో ఎన్నిక చేయాల్సిన నామినేటెడ్ పదవులైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఇక ్కడి అధికారులు, పాలకవర్గం పట్టించుకోకపోవడంతో వారి ఎన్నిక అసలు జరగలే దు. అయితే 2019లో ఎన్నికైన ఈ రెండు మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ జనవరి 25, నేరేడుచర్ల మున్సిపాల్టీ పదవీకాలం జన వరి 28తో ముగియనున్నాయి. దీంతో ఈరెండు మున్సిపాల్టీల్లో నామినేటెడ్ పదవులను ఆశించిన నేతలకు కేవలం నిరాశే మిగిలింది. వాస్తవంగా ఈరెండు మున్సి పాల్టీల్లో ఒక్కొక్క మున్సిపాల్టీకి నలుగురు మున్సిపల్ కోఆప్షన్ పదవులు నింపాల్సి ఉండగా అందులో ముస్లిం, క్రైస్తవ మైనార్టీలకు రెండు నామినేటెడ్ కో ఆప్షన్ కౌ న్సిలర్లు, గ్రామ పంచాయితీ లేదా ఇతర స్థానిక వర్గాల్లో పని చేయడం లేదా అనుభవం ఉన్న వారిని ఒకరికి, అలాగే ఒక మహిళ సభ్యురాలికి కో ఆప్షన్ కౌన్సిలర్‌గా నియమించుకొనే అవకాశం ఉంది. కానీ ఇక ్కడ పాలకవర్గాలు ఏర్పడి పదవీకాలం పూర్తి కావడానికి కొన్ని రోజుల పదవీకాలమే ఉన్నా ఇక్కడ నామినేటెడ్ చేయా ల్సిన కో ఆప్షన్‌ల ఎంపిక అనేది నో ఆప్షన్‌గా మారి ఆ సామాజిక వర్గాలకు చెందిన వారికి నిరాశే మిగిలింది. ఈసారైనా ఎన్నికలు జరిగి ఇక్కడ కొత్త పాలక వర్గా లు ఏర్పడ్డ తర్వాతనైనా తప్పకుండా కోఆప్షన్‌ల ఎంపిక చేయాలని ఆయా వర్గాల నేతలు కోరుతున్నారు. పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా కో ఆప్షన్‌ల పదవులు దక్కక రెండు మున్సిపాల్టీలైన హుజూర్‌నగర్, కోదాడలోని ఆయా వర్గాల నేతల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకొని తమ నేతల తీరుపట్ల వారు తీవ్ర ఆగ్రహం తో ఉన్నారు. రాష్ట్ర మంత్రి ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో మరోసారి మున్సిపల్ ఎన్నికలు జరిగి కో ఆప్షన్ సభ్యుల పదవులు తమకు దక్కుతాయని అధికా ర పార్టీకి చెందిన నేతలు ఎంతో ఆశతో ఉన్నారు.






## అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలి

***రామన్నపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త***

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అలాగే వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షురాలు గురుకు లలిత, మండల కన్వీనర్ గొరిగి సోములు పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాలకు తాళం వేసి ఈ ధర్నాకు తరలి వెళ్తున్నట్లు ఐసిడిఎస్ కార్యాలయ అధికారికి వినతి పత్రం ఇచ్చినట్లు వారు బుధవారం తెలిపారు. అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమస్య, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఆపై అధికారుల వేధింపులు ఆపేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. జిపిఎస్ ఫోటోను పెట్టాలని ఒత్తిడి తీసివేయాలని పిల్లలకు పెట్టే ఆహారం నాణ్యంగా సరఫరా చేయాలని, సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు సువర్ణ నకిరేకంటి రాము తదితరులు పాల్గొన్నారు



## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ...ఎంపిడివో సుజాత

***చింతపల్లి,డిసెంబర్11,ప్రభాతవార్త:***

గ్రామ పంచాయతీలో రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడివో సుజాత



బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు సమస్త రాజకీయ పార్టీల ప్రతినిధులచే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలో గ్రామ పంచాయతీలవారిగా ఈ నెల 7న ప్రదర్శింపబడిన వార్డులవారి పోలీంగ్ స్టేషన్ల వివరాలు ప్రదర్శించబడిన పోలీంగ్ స్టేషన్లపై అభ్యంతరాలు తెలియపరచడానికి ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రతి పార్టీ నుండి ఒకరికి మించకుండా సకాలంలో హాజరై తగు సూచనలు,సలహాలు ,ఏవైనా అభ్యంతరాలు ఉంటే సదరు అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా ఇవ్వాలని కోరారు.

## సిఎం కప్ టోర్నమెంట్ సెలక్షన్స్

***చింతపల్లి,డిసెంబర్11,ప్రభాతవార్త:***

తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామీణ స్థాయిలో సెలక్షన్ అయిన క్రీడాకారులకు నేడు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మైదానంలో మండల స్థాయి కబడ్డీ, ఖోఖో ,వాలీబాల్ క్రీడలు నిర్వహించబడతాయని ఎంపిడివో సుజాత ,ఎంఈవో అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామీణ స్థాయి సిఎం కప్ క్రీడలలో సెలక్షన్ అయిన క్రీడాకారులు సమయపాలన పాటించి క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

## కోప్పోలు జెడ్పిహెచ్ఎస్‌లో మొరం పోసిన ట్రాక్టర్ యూనియన్

***కేతేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:***

కేతేపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎన్‌డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కప్పల సైదులు గౌడ్ మొరం పోయించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు కేశబోయిన సాయి, ఆలకుంట్ల శేఖర్, బచలకురి అనిల్, దోరేపల్లి ప్రవీణ్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## తమ భూమి అన్యాక్రాంతం

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి వారసులు

***కేతేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:***

తమ భూమి అన్యాక్రాంతం అయ్యిందని తమ భూమి తమకు ఇప్పించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి వారసులు, బంధువులు విజ్ఞప్తి చేశారు. వారు కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో సర్వే నెం. 56/యులో నంద్యాల రమణారెడ్డి తండ్రి అప్పారెడ్డి పేరు మీద య 1-20 గుంటలు భూమి 1986 నుండి వున్నదని కాని ఇట్టి భూమిని గతంలో తమకు తెలియకుండా అక్రమంగా ఈరబోయిన లింగయ్య తండ్రి గురువయ్య పేరున పట్టా అయ్యిందని, అనంతరం తేది 02.12.2024న అట్టి భూమిని నంద్యాల వినోదమ్మ భర్త కృష్ణారెడ్డి పేరు మీద పట్టా మార్పిడి జరిగిందని అన్నారు. కాని అట్టి భూమికి తాము వారసులమని నంద్యాల సరోజమ్మ, భర్త కీ.శే. అప్పారెడ్డి, నంద్యాల వేణుధర్‌రెడ్డి తండ్రి కీ.శే. నంద్యాల శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తమ పేరు మీదకు పట్టా మార్పిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

తహశీల్దార్ వివరణ : మధుసూదన్‌రెడ్డి వీరబోయిన లింగయ్య నుండి నంద్యాల వినోదన్న కొనుగోలు చేసినట్లుగా స్లాటు బుక్‌చేసుకొని రిజిస్ట్రేషన్ కోసం తమ వద్దకు వచ్చినట్లు పేర్కొన్నారు. లింగయ్యకు ఎలా వచ్చిందన్న ప్రశ్నకు బదులిస్తూ 2018లో డైరెక్ట్‌గా లింగయ్య పేరును అప్పటి అధికారులు రికార్డుల్లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత వారసులు తమ దృష్టికి తీసుకురాగా ఇట్టి డాక్యుమెంటు రద్దు పరుచుటకై ఆర్డీవో కార్యాలయానికి ఫైలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ ఏ. శివతేజ

***కేతేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:***

కేతేపల్లి పోలీస్ స్టేషన్ నందు జాతీయ మెగా లోక్ అదాలత్ ఈనెల 14న ఉన్నందున కక్షిదారులతో కేతేపల్లి మండల ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో అన్ని రాజీ పడదగిన కేసులు, డ్రంకన్ డ్రైవ్ మరియు పెట్టి కేస్‌లు పరిష్కారం చేసుకోగలరని కేతేపల్లి ఎస్ఐ ఏ. శివతేజ తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించిన బోళ్ళ వెంకట్‌రెడ్డి

***కేతేపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:***

కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు లక్కపాక వెంకన్న, అనారోగ్యంతో మరణించగా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆర్థిక సహాయం అందజేశారు.





## మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్: బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి

***ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 11 ప్రభాత వార్త:***

మాయా మాటలతో మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ



హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు (ఎం ) మండలానికి బునాదిగాని కాలువ ఎందుకు పూర్తి చేసి సాగునీరును అందజేస్తలేరని,అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

## శబరిమలై కి తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు

***బీబీనగర్ డిసెంబర్11, ప్రభాతవార్త:***

మండల కేంద్రానికి చెందిన నెల్లుట్ల బాలకృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో



అయ్యప్ప మాల ధరించి 41 రోజులు దీక్ష పూర్తి చేసుకొని బుధవారం శుక్లాం చారి, సుగ్రీవ గురుస్వాముల సమక్షంలో ఇరుముడి ధరించి శబరిమలై కి తరలి వెళ్లారు. శబరిమలై వెళ్లిన వారిలో దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురకంటి మెహన్ రెడ్డి, నెల్లుట్ల వెంకటేష్ తదితరులు తరలివెళ్లరు.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పటిష్ట భద్రత సీఐ చరమంద రాజు.

***మఠంపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త:***

రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు అయిన మట్టపల్లి కృష్ణా నది వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని హుజూర్నగర్ సిఐ జి చరమంద రాజు అన్నారు బుధవారం చెక్ పోస్ట్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ వ్యాపారాలు అరికట్టేందుకు చెక్ పోస్ట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు నిరంతరం నలుగురు పోలీస్ సిబ్బందితో చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు గతంలో ఇద్దరు పోలీసులు ఉండగా మరో ఇద్దరిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అక్రమ వ్యాపారాలను అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు అక్రమ మద్యం గంజాయి గుట్కా పిడిఎస్ బియ్యం పట్ల చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు ఆయన వెంట ఏ ఎస్ ఐ బలరాం రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు



# గ్రూప్ 2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి డిసెంబర్ 11 ప్రభాతవార్త :*

టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు.టిజీపీఎస్సీ గ్రూప్2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్,స్ట్రాంగ్ రూమ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. నూరు శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ ను తప్పని సరిగా తీసుకోవాలని ఆదేశించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 14 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని , 6,078 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరు అవుతారన్నారు. ఇందులో చీఫ్ సూపర్డెంట్ ,అసోసియేట్ చీఫ్ సూపర్డెంట్ 16 మంది,బయోమెట్రిక్ అధికారులు 44 , అబ్జర్వర్లు 16 , జయింట్ రూట్ అధికారులు 3,ఫ్లయింగ్ స్క్వాడ్స్ 5 మంది, డిపార్ట్మెంట్ అధికారులు14 , ఐడెంటిఫికేషన్ అధికారులు 65,ఇన్విజిలేటర్ అధికారులు 254మంది అధికారులను నియమించినట్లు తెలిపారు.గ్రూప్2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 4 పరీక్ష జరగనుందని తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షలకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఇన్విజిలేటర్లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్ష లకు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఎ.సి.పి ప్రభాకర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసిపి సైదులు జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు.




# రుణాల మంజూరు పై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం మినీ మీటింగ్ హాల్ లో బ్యాంకర్లతో డీసీసీ సమావేశం నిర్వహించారు ఇందిరా మహిళా శక్తి సంఘాలకు , ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,ఇందిరా క్రాంతి వంటి ప్రాధాన్యత గల పథకాల కింద రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలని అన్నారు.సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మోడల్ సి ఎస్ సి కేంద్రాలనుప్రవేశపెట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . బ్యాంకులు, రుణగ్రహీతల మధ్యసమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని అన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు. పథకాలలో పెండింగ్ ఉన్నచో యూనిట్ లను త్వరగా గ్రౌండింగ్ చేయాలన్నారు.జన సురక్ష పథకాలు పీఎంజెజెబివై ,పిఎంఎస్ బి వై ప్రజాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు ,పి ఎం విశ్వకర్మ,పీ ఎం స్వనిది, పీఎంఈజీపీ పథకాల్లో జాప్యం చేయకుండా వెంటనే మంజూరు చేయాలని బ్యాంకులను మరియు సంబంధిత శాఖలను ఆదేశించారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి ,లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఆర్‌బీఐ ఆఫీసర్ దెబోజిత్ , నాబార్డ్ డీడీఎం వినయ్ పాల్గొన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కృష్ణా , పిడీ మెప్మా రమేష్ ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వాముల శరణుఘోషతో మారుమ్రోగిన యాదగిరి

## -గిరిప్రదక్షణలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట నందు గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం వద్ద అయ్యప్ప మాలధారుల సౌలభ్యం కొరకు ఏర్పాటు చేసిన గిరిప్రదక్షిణలో అయ్యప్పస్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అయ్యప్పస్వాముల శరణుఘోషతో యాదగిరిగుట్ట మోరుమ్రోగించారు. ఘోష విన్న భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. వీరితో పాటు ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య గిరిప్రదక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మహిమాన్వితాన్ని చాటే విధంగా ఆలయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అయ్యప్ప మాలదారుల కోసం ప్రత్యేకంగా గిరిప్రదక్షిణాన నిర్వహించి అందులో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. దాంతో పాటు స్వామివారి దర్శనాన్ని ప్రత్యేకంగా మాలధారణ వేసిన అయ్యప్ప స్వాములకు కల్పించడం గొప్ప విషయం అన్నారు. అయ్యప్ప మాలధారణ వేసుకోవడం గొప్ప వరమన్నారు. 23 సంవత్సరాలు మాలధారణ వేసుకోవడం జరిగిందని పెద్ద పాదం చిన్న పాదం చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి మాల ధారణ విశిష్టత తెలిపారు. గిరిప్రదక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, దేవస్థాన యంత్రాంగం, భక్తులు పాల్గొన్నారు.





**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364